
# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

శనివారం 08, అక్టోబర్ 2022 16 పేజీలు


## రామయ్యను దర్శించుకున్న శ్రీశ్రీశ్రీ అహోబిల జీయర్ స్వామి



16లో...



# ఏజెన్సీలో.. కార్పొరేట్ హవా

## నాయకుడే... భక్షకుడా ..?

రోడ్డున పడ్డ వందలాది చిరువ్యాపారుల కుటుంబాలు

ఉద్యమ దిశగా చిరువ్యాపారులు

ఉద్యమానికి సహకరించాలని రాజకీయ పార్టీలను వేడుకుంటున్న వ్యాపారులు

ఆత్మహత్యలే శరణ్యం అంటున్న చిరువ్యాపారులు

2 లో..

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలంపై కార్పొరేట్ సంస్థల కన్ను పడింది. వీరికి స్థానిక అధికారులు, బడా వ్యాపారస్తులు, సెటిల్‌మెంట్ రాజాలు, కొంతమంది రాజకీయ నాయకులు కొమ్ముకాస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. భద్రాచలం పట్టణంలో చట్టాలను తుంగలో తొక్కి కార్పొరేట్ సంస్థల ఏర్పాటుకు అనుకూలంగా బహుళ అంతస్తులను నిర్మిస్తున్నా చట్టాలను కాపాడాల్సిన అధికారులు మామూళ్ళ మత్తులో చూసి చూడనట్లు ఉంటున్నారనే ఆరోపణలున్నాయి. ప్రజల రక్షణ గాలికి వదిలి ఎటువంటి అనుమతులూ లేకుండా బహుళ అంతస్తులకు వత్తాసు పలుకుతున్న అధికారులు, కొంతమంది రాజకీయ నాయకుల పుణ్యమా అని నేడు భద్రాచలంలో ఒక్కో పండుగకు ఒక్కొక్క కార్పొరేట్ షాపింగ్‌మాల్‌లు ప్రారంభమవుతున్నాయి.



2లో...

# పైసా.. వసూల్

ఆర్‌టీఏ చెక్‌పోస్టుల వద్ద అడ్డగోలు వసూళ్ళు

జాతీయ రహదారులపై రవాణాశాఖ దాదాగిరి

పాల్వంచ చెక్‌పోస్టు వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్న సిబ్బంది

ఇసుక లారీల నుంచి భారీగా వసూలు చేస్తున్న వైనం

లారీల నుంచి నెలానెలా మామూళ్ల వసూలు

రవాణాశాఖ మంత్రి దృష్టి సారించాలి

కొత్తగూడెం/పాల్వంచ, ప్రభాతవార్త: అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన చెక్‌పాయింట్లు అవినీతికి అడ్డాలుగా మారాయి... నిబంధనలు పాటించని వాహనాల యజమానుల నుంచి పన్నులు వసూలు చేసి రవాణా శాఖ ఖజానాలో జమ చేయాల్సిన సిబ్బంది.. సరుకులు రవాణా చేసే వాహనాలను పరిశీలించకుండానే డబ్బులు తీసుకొని వదిలేస్తున్నారన్న ఆరోపణలు మామూలయ్యాయి. గతంలో రవాణాశాఖ చెక్‌పోస్టులు, చెక్‌పాయింట్లపై ఏసీబీ దాడులుజరిగిన



3లో...

# అమానుషం

చిట్టీ డబ్బులు ఎగ్గొట్టారని కుటుంబాన్ని చెట్టుకు కట్టేసిన వైనం

ఇల్లందు రూరల్ మండలంలో ఘటన

ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు



## 10న జరిగే స్క్రీనింగ్ టెస్ట్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

-ఐటిడిఏ ఏపీవో (జనరల్) డేవిడ్‌రాజ్

16లో...

2 లో..

వైద్య విభాగం

ఖమ్మం, ప్రభాతవార్త: సాధారణంగా చాలా మంది తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వ్యాధి సంక్రమించినప్పుడు పరిగెత్తుకుంటూ వైద్యులను ఆశ్రయిస్తుంటారు. నిత్యం బిజీ సందర్భాల్లో వైద్యుల వద్దకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి వైద్యులను సంప్రదించడానికి సమయం దొరకక వేచిచూడా ల్సిన పరిస్థితులు చవిచూస్తు న్నారు. చిన్నపాటి జబ్బు సోకిన వెంటనే ఆదుర్తగా కొన్ని సందర్భాల్లో సమీపంలోని మెడికల్ దుకాణాలను ఆశ్రయించి ఉపశమనం కోసం మందులను కొనుగోలు చేస్తుంటారు. మారుమూల గ్రామీణ

## నిషేధిత మందులతో..

# తస్మాత్ జాగ్రత్త

వైద్యుల సూచన మేరకే వినియోగం

సమస్యలు తలెత్తకుండా అప్రమత్తం

హెచ్చరిస్తున్న వైద్య నిపుణులు

అమ్మో దగ్గు మందుపై జర భద్రం



# ఏజెన్సీలో కార్పొరేట్ హవా...

పట్టణంలో వర్తకరంగంలో రెండు, కిరాణారంగంలో ఒకటి, ఇప్పటికే షాపింగ్‌మాల్స్ ఏర్పాటు అయ్యి చిరువ్యాపారస్తుల జీవనబృతిని దెబ్బతీసినవి. ఈ విధంగా ఏర్పాటు చేసినా .. చేయబోతున్న కార్పొరేట్ సంస్థల నుండి స్థానిక అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు ముట్టుచున్నాయని, అందువలనే ఆఘుమేఘూల మీద వారికి అవసరమైన అన్ని పనులు చేసి పెడుతున్నారని, నిబంధనలను గాలికి వదిలేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక కార్పొరేట్ సంస్థకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడం కొరకు విద్యుత్ శాఖ వారు, గ్రామపంచాయతీ వారు పూర్తి నిబంధనలను గాలికి వదిలి చట్టవిరుద్ధంగా సహకరించారని బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కార్పొరేట్ షాపింగ్ మాల్ కొరకు ఏర్పాటు చేసిన స్పెషల్ డిటిఆర్ (విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్) గ్రామపంచాయతీ స్థలం నుండి 15 రోజుల్లో తొలగించి షాపింగ్‌మాల్స్ సొంతస్థలంలో ఏర్పాటు చేస్తామని స్థానిక విద్యుత్ శాఖ అధికారులు లిఖితపూర్వకంగా పంచాయతీ అధికారులకు రాసి ఇచ్చారని, అది ఎట్టి పరిస్థితులలో పంచాయతీ స్థలం నుండి తొలగిస్తామని స్థానిక ఈవో వెంకటేశ్వర్లు చెప్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి నేటికి 15 రోజులు దాటినా ఆ దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదు. కార్పొరేట్ సంస్థలు, భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమైన, పట్టణ అభివృద్ధి ధృష్ట్యా మంచిదేనని కొంతమంది ప్రజలు స్వాగతిస్తున్నారు. కానీ అదే సమయంలో సంవత్సరాల తరబడి ఇక్కడ జీవనం సాగిస్తున్న చిరువ్యాపారస్తులు కూడా జీవనబృతిని కోల్పోకూడదని కోరుతున్నారు.

**-నాయకుడే ... భక్షకుడా ..?**

నాయకుడంటే తనను నమ్ముకున్న ప్రజలను ముందుండి నడిపించేవాడని, వారి సమస్యలపై పోరాడేవాడని, ఆ వర్గపు ప్రజలకు ఒక అండ అని ఎన్నో రకాలుగా ఆ నాయకుడిని చూసి ఆ వర్గం వారు మనోధైర్యంతో ముందుకు వెళ్తుంటారు. ఆపద వస్తే నేనున్నానని భుజం తట్టి నడిపించే నాయకుడే భద్రాచలంలో చిరువ్యాపారులకు ఒక భక్షకుడిగా మారడనే విమర్శలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ తనను నమ్ముకున్న చిరువ్యాపారస్తులను నట్టేటముంచేశాడని, ఇదేమీ న్యాయం అని అడిగిన వారిపై ఆర్థికపరమైన దాడులతో అణచివేతకు ప్రయత్నిస్తున్నాడని చిరువ్యాపారులు ఆరోపిస్తున్నారు. భద్రాచలంలో సుమారు ఒక వ్యాపారానికి సంబంధించి 200ల షాపులు ఉన్నవి. ఈ షాపుల్లో పండుగ సమయాల్లో అత్యధికంగా వ్యాపార లావాదేవీలు నడుస్తాయని, ఈ లావాదేవీలతోనే మిగిలిన కాలం మొత్తం షాపుల అద్దెలు కట్టుకుంటూ, ఫైనాన్స్‌లు కట్టుకుంటూ కుటుంబాలను పోషించుకుంటామని, అటువంటి పండుగ సమయాలకు ముందు కొత్త షాపింగ్ మాల్స్‌లను ఏర్పాటు చేసి ఆఫర్‌ల మీద ఆఫర్‌లు పెట్టి చిరువ్యాపారులకు దుకాణా లు మూతపడే విధంగా ప్రవర్తిస్తున్నారని, దీనికి ఆ చిరు వ్యాపారస్తుల నాయకుడే ఆధ్యం పోసాడని ఆరోపిస్తు న్నారు. తన వ్యక్తిగత స్వార్థం కోసం పెద్ద పెద్ద నగరాల లో సుమారు 10 నుండి 20 బ్రాంచీల నిర్వహిస్తున్న షాపింగ్‌మాల్‌ను భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోకి తీసుకుని వచ్చి అందులో తనకు వాటాను ఏర్పాటు చేసుకుని కార్పొరేట్ షాంపిల్‌మాల్స్‌లకు కొమ్ముకాస్తున్న నాయకుడిపై ఇటీవల చిరువ్యాపారులు మొత్తం సమావేశం పెట్టి నిలదీసినట్లు తెలియవచ్చింది. ఈ సందర్భంగా చిరువ్యాపారులందరితో నా ఇష్టం .. నా వ్యాపారం .. నాకు ధనార్జనే ముఖ్యం మీరు ఎవరూ ఎలా పోతే నాకేంటి .. మీరు నా మాట కాదంటే మిమ్మల్ని ఎలా ఇబ్బందులకు గురి చేయాలో నాకు తెలుసు అని హెచ్చరిస్తున్నాడని చిరువ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. ఇటువంటి వ్యక్తిని ఇన్ని రోజులు నాయకుడిగా మోసినందుకు సిగ్గుపడుతున్నామని, తనకు వ్యక్తిగత స్వార్థం తప్ప ఎదుటి వారి సమస్యలతో పనిలేదని, తమ ,తమ కుటుంబ ఉసురు అతనికి తగలక తప్పదని శాపనార్థాలు పెడుతున్నట్లు తెలియవచ్చింది.

**-రోడ్డున పడ్డ వందలాది చిరువ్యాపారుల కుటుంబాలు**

ప్రపంచ వ్యాప్తంగా మూడు సంవత్సరాల పాటు కరోనా మహమ్మారి విలయతాండవంతో ప్రజలు, అన్ని వర్గాల వ్యాపార సంస్థలు అతలాకుతలాం అయ్యాయి. అయితే భద్రాచలానికి మరొక ప్రత్యేకత కూడా కలిగిఉంది. మూడు సంవత్సరాలుగా కరోనాతో చిన్నభిన్నమైన ఆర్థిక వ్యవస్థకు తోడు 5 దఫాలుగా ఇటీవల గోదావరి విలయతాండవంతో వ్యాపారాలు లేక, వ్యవసాయాలు లేక ప్రజలు, రైతులు, వ్యాపారస్తులు తీవ్ర సంక్షోభంతో జీవనం సాగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న చిరువ్యాపారులపై కార్పొరేట్ స్థాయిలో షాపింగ్‌మాల్స్ దాడి చేసి సుమారు 200ల కుటుంబాలను రోడ్డున పడేశాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దసరా పండుగ అన్నది అత్యంత వైభవోపేతంగా పేద, ధనిక అన్న తేడా లేకుండా జరుపుకునే పండుగ. ఈ పండుగకు ప్రతి ఒక్కరు నూతన దుస్తులను ధరించడం ఆనవాయితీగా వస్తుంది. ఇటువంటి పరిస్థితుల్లో పోయిన సంవత్సరం భద్రాచలం నందు ఒక షాపింగ్‌మాల్‌ను ప్రారంభించి ప్రత్యేక ఆఫర్‌లను పెట్టి, చిరువ్యాపారులకు ఎటువంటి లావాదేవీలు జరగకుండా తీవ్ర నష్టం వాటిల్లించింది. మరింత గోరంగా ఈ సంవత్సరం ఒక కార్పొరేట్ సంస్థనే షాపింగ్‌మాల్‌ను ప్రారంభించి పండుగ సమయాలలో కలకలలాడుతూ ఉండాల్సిన షాపులన్ని మూతబడే స్థాయి తీసుకు వచ్చింది. ఇది చాలదన్నట్లుగా రాబోయే దీపావళి, క్రిష్టమస్, జనవరి 01 (నూతనసంవత్సరం), సంక్రాంతి పండుగలకు తమ వద్దే దుస్తులు కొనే విధంగా లాటరీ ద్వారా ఆకర్షణీయమైన బహుమతులను ఇచ్చేవిధంగా ప్రతి రూ.500లకు, రూ.1000లకు గిఫ్ట్‌కూపన్‌లను ఇస్తూ చిరువ్యాపారులు పూర్తిగా దుకాణాలను మూసే విధంగా ప్రవర్తిస్తున్నారని గగ్గోలు పెడుతున్నారు.

**-ఉద్యమదిశగా చిరువ్యాపారులు**

సర్వం కోల్పోయిన చిరువ్యాపారులు బతుకు జీవుడా అంటూ తమను తమను రక్షించుకోవడానికి తమ వ్యాపారాలను నిలబెట్టుకోవడానికి ఉద్యమం బాట పట్టారు. నమ్మించిన నాయకుడు చేతులెత్తేసి నట్టేట ముంచడంతో ఇప్పటికే రెండు దఫాలుగా చిరువ్యాపారులు సమావేశాలు ఏర్పాటు చేసుకుని తమ యొక్క సమస్యలపై పోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ ఉద్యమం జిల్లా అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజాసంఘాలు, వర్తక సంఘాలు, మహిళాసంఘాలు మొదలగు వారి సహ కారంతో ముందుకు వెళ్ళాలని ప్రణాళికలను తయారు చేస్తున్నట్లు చిరువ్యాపారస్తులు తెలియజేశారు. ఇప్పటికే నలుగురు సభ్యుల ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని తమ ఉనికికి ఇబ్బంది కలిగించిన అధ్యక్షుడిని పక్కనపెట్టి ముందుకెళ్తున్నట్లు తెలుస్తున్నది. అనునిత్యం వీరి ఉద్యమానికి మద్దతు కోరుతూ సోషల్‌మీడియా ద్వారా కోరుతున్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అధికారులు కార్పొరేట్ సంస్థలకు నిబంధనలకు వ్యతిరేకంగా సహకరించిన అంశాలపైన, కార్పొరేట్ సంస్థల వలన వారి బ్రతుకు దెరువు కుదేలవ్వడంపైన సోమవారం నాడు జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా తెలియజేయనున్నట్లు తెలియవచ్చింది.

**-ఆత్మహత్యలే శరణ్యం అంటున్న చిరువ్యాపారులు**

షాపింగ్‌మాల్ పుణ్యమా అని చిరువ్యాపారులకు వ్యాపారాలు లేక షాపులు మూతపడే పరిస్థితులు దాపురించాయి. చిరువ్యాపారస్తులు తీసుకున్న ఫైనాన్స్‌లు, షాపుల అద్దెలు కట్టలేక నిత్యం ఏదో ఒక షాపు వద్ద ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. దసరా పండుగకు వ్యాపారాలు బాగా జరుగుతాయని హోల్‌సెల్ వ్యాపారస్తుల నుండి భారీ స్థాయిలో మెటిరీయల్ తెచ్చుకుని అవి అమ్ముడుపోక అటు హోల్‌సెల్ యజమానికి నగదు చెల్లించలేక ఇటు షాపు యజమానులకు అద్దెలు కట్టలేక, కుటుంబ పోషణ బరువై పూలు అమ్మిన చోటే కట్టెలు అమ్మే స్థాయికి మా పరిస్థితి దిగజారిందని, ఈ బ్రతుకు బ్రతకడం కన్నా ఆత్మహత్యలే శరణ్యం అని అనేక మంది చిరువ్యాపారస్తులు బోరున విలపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా వీరి గోడును పట్టించుకునే నాధుడు కరువయ్యడని వారి సమస్యకు పరిష్కార మార్గాలు ఏమిటని ఆలోచించాల్సిన వర్తకసంఘం పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నాయని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వ్యాపారస్తులకు సమస్య వస్తే మేముంటాము .. మా సమస్యగా భావించి పరిష్కరిస్తాం అని వాగ్ధానాలు చేసి గద్దెనెక్కిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ మా సమస్యపై ఎక్కడా నోరు మెదపడం లేదని చిరువ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు.

# పైసా వసూల్

సంఘటనలు ఉన్నాయి. అయినా సిబ్బంది తీరులో ఎలాంటి మార్పు రావడం లేదు. ఇదంతా ఎక్కడో మారుమూలన కాదు... జాతీయ రహదారులపైనే జరుగుతుండటం మరీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. పాల్వం చలో ఏర్పాటు చేసిన ఆర్‌టీఏ చెక్‌పోస్టు ఇసుక లారీల నుంచి భారీగానే వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పరిమితికి మించి ఓవర్‌లోడ్‌తో వెళ్లే లారీలకు రూ.500 నుంచి రూ.2 వేల వరకు వసూలు చేస్తున్నారని పలువురు చెప్తున్నారు., అయితే అధికారులు మాత్రం ఏమీ తెలియ నట్లుగానే వ్యవహరించడం మరి విడ్డూరం గా అనిపిస్తోంది. ఈ జాతీయ రహదారిపై నిత్యం పదుల సంఖ్యలో ఇసుక లారీలు తిరుతుంటాయి. అయితే ప్రతీ లారీ వద్ద నుంచి ఎక్కువ మొత్తంలోనే వసూలు చేసు కొని తమ జేబులో వేసుకుంటున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.

రవాణా చెక్‌పాయింట్లతో పాటు చెక్‌పోస్టుల వద్ద వాహనాలకు సంబంధించిన పత్రాలు, రవాణా అవుతున్న సామాగ్రికి సంబంధించిన పత్రాలు, లోడ్, పన్నులు చెల్లించిన పత్రాలతో పాటు వివిధ అంశాలను పరీక్షించాల్సి ఉంటుంది. అయితే డ్రైవర్లు లారీని ఆపడం, అక్కడి సిబ్బందికి డబ్బులు ఇచ్చి తిరిగి వెల్లడం పరిపాటిగా మారింది. డబ్బులిస్తే ఎలాంటి నిబంధనలు ఉన్నా సరే వాటిని తుంగలో తొక్కేస్తామంటూ చెక్‌పోస్టులో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది చెప్పకనే చెప్తున్నారు. కాసులిస్తే రైట్.. రైట్... అంటూ లారీలకు టాటాలు చెప్పి మరీ పంపిస్తున్నారనే చెప్తున్నారు. అడ్డగోలుగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. అయితే ఇలా వసూలు చేసినసొమ్ము మొత్తం రవాణాశాఖ ఖజా నాకు చేరాలి... కానీ సిబ్బంది జేబులో చేరుతోందని పలువురు చెప్తున్నారు.

**- పాల్వంచ చెక్‌పోస్టు వద్ద చేతివాటం ప్రదర్శిస్తున్న సిబ్బంది**

అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా పాల్వంచ చెక్‌పోస్టు మారిందనే చెప్పాలి. జాతీయ రహదారిపై వెళ్లే ఇసుక లారీల్లో పరిమితికి మించి ఎక్కువ లోడు ఉన్నా కానీ వారు అడిగినంత డబ్బులిస్తే రైట్ రైట్ అనేస్తున్నారు. ఒక్కో లారీకి రూ.500 నుంచి రూ.2 వేలకు పైగానే వసూలు చేస్తున్నారు. రవాణాశాఖలో పనిచేస్తున్న సిబ్బందిలో చాలా మంది చెక్‌పోస్టు డ్యూటీలు ఇస్తే తమ పంట పండినట్లే అని అనుకుంటున్నారు. ఎందుకంటే చెక్‌పోస్టుల వద్ద వసూలు చేసుకున్న వారికి వసూలు చేసుకున్నంత అన్నట్లు తాజా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. జిల్లా కేంద్రానికిసమీపంలో ఉన్న పాల్వంచలో మరీ అక్రమాలు విపరీతంగా జరుగుతున్నాయనే చెప్పాలి. చెక్‌పోస్టు సిబ్బంది చేతి వాటం ప్రదర్శిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా రవాణాధికారులకు అంతా తెలిసినా కానీ వారు కూడా సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అంటే ఈ దందాలో అధికారుల వాటాకూడా ఉందా... అందుకనే ఏం మాట్లాడటం లేదంటూ పలువురు చెప్పుకుంటున్నారు.

**- రవాణాశాఖమంత్రి దృష్టి సారించాలి...**

రాష్ట్ర రవాణాశాఖా మంత్రి జిల్లాకు చెందిన వారు కావడంతో జిల్లాలో జరుగు తున్న దారుణాలపై దృష్టి సారించాలని పలువురు చెప్తున్నారు. రవాణశాఖ చెక్‌పోస్టులపై మరింత దృష్టి సారించాలని, రవాణాశాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అరికట్టాలని కోరుతున్నారు. జిల్లా మంత్రిగా ఉన్న తన సొంత ఖాతాలో ఇలాంటి అవినీతి విలయతాండవం చేస్తుంది. జిల్లా మంత్రి తన సొంత ఖాతలో ఇలాంటి అక్రమాలను అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారేమో అనే భయం లేకుండానే దర్జాగా ఎంతో ధైర్యంగా సిబ్బంది ఇలాంటి దారుణానికి పాల్పడటంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా లారీల నుంచి నెలానెలా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. ఇంత దర్జాగా అక్రమాలు జరుగుతున్నా ఉన్నతాది .కారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ పలువురు చెప్తున్నారు. కొంత మంది లారీలు నెలా నెలా డబ్బులు ఇస్తున్నామని, నెలా నెలా తాము మామూలు ఇస్తున్నాం... ఇక తమకు ఎలాంటి భయం లేదంటూ దర్జాగా ఇసుక వ్యాపారం చేసుకుంటున్నారు. రవాణాశాఖ ఖజానాకు గండికొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, జిల్లాలో రవాణాశాఖ అక్రమాలను అరికట్టాలని ప్రజలు మంత్రిని కోరుతున్నారు.

# నిషేధిత మందులతో తస్మాత్ జాగ్రత్త

ప్రాంతాల్లో సైతం వైద్యం లభించక తెలిసి, తెలియని సందర్భాల్లో గ్రామీణ వైద్యుడే దిక్కు అన్న చందంగా ప్రజలు వారిని ఆశ్రయిస్తుంటారు. వాస్తవంగా వ్యాధి సోకిన వెంటనే వైద్యుడిని సంప్రదించి మందుల చీటి రాసిన తరువాతనే మెడికల్ దుకాణాలలో మందులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వైద్యుల సూచన మేరకే వాడాల్సిన మందులు పిల్లలకు వాడుతున్న సందర్భాల్లో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. వైద్య నిపుణులు హెచ్చరిసున్న నివేదికలను బట్టి చూస్తే దగ్గు మందు విషయంలో పిల్లల పట్ల ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలి. నిషేదత మందులు తస్మాత్ జాగ్రత్త అంటూ వైద్య నిపుణులు తెలుపుతున్నారు. 1980లో నిషేదించిన మందులను పరిశీలిస్తే పిల్లలకు జలుబు, దగ్గులకు సంబంధించిన సిరఫ్‌ల విషయాల్లో జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. చిన్న పిల్లలకు దగ్గు, జలుబు వచ్చినప్పుడు వైద్యుడిని సంప్రదిస్తారు. డాక్టర్‌లు రాసిన ప్రిస్క్రిప్షన్‌ను భద్రంగా పెట్టుకుంటారు. ఆరు నెలలు తరువాత లేక కొన్ని రోజుల తరువాత పిల్లలకు జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన సందర్భాల్లో గుర్తుకు వస్తాయి. గతంలో వైద్యులు రాసిన ప్రిస్క్రిప్షన్ ఆధారంగా సిరఫ్‌లను వాడటం చాలా మంది తల్లిదండ్రులు పాటిస్తుంటారు. ఈ విషయాల్లో మరి కొందరు ఏకంగా సొంత నిర్ణయాలు తీసుకునే సందర్భాల్లో మెడికల్ దుకాణాల వారి సూచన మేరకు పిల్లలకు వాడుతున్న సిరఫ్‌లు చాలా ప్రమాదకరం అని తెలుసుకోకపోవడం అమాయకత్వానికి నిదర్శనం. తాజాగా ఆఫ్రికాలోని గాంబియా దేశంలో దగ్గు సిరఫ్‌తో 66 మంది చిన్నారులు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వైద్యులు చిన్న పిల్లల తల్లిదండ్రులకు వివిధ రకాల హెచ్చరికలు, సూచనలు చేస్తున్నారు. ఏడాది లోపు పిల్లలకు కోల్డ్‌కఫ్ సిరఫ్‌ను అసలే వాడకూడదని, దీని స్థానంలో నాసోక్లియర్ సెలెన్ నాజిల్ డ్రాప్స్ వంటివి వాడాల్సి ఉంటుంది. ఇదే సందర్భంలో పెద్దలు వాడే కాఫ్ సిరప్స్ పిల్లలకు ఎట్టి పరిస్థితులలో వినియోగించకూడదు. వాస్తవంగా పిల్లలలో దగ్గు సోకినప్పుడు మూడు నాలుగు రోజులు పెరిగి క్రమంగా తగ్గుతుంది. ప్రధానంగా నీరు ఎక్కువగా తాగిస్తే దగ్గు తగ్గడంతో పాటు దమ్ము, దగ్గు వంటివి రిలేటెడ్‌గా బ్రాంకోడేట్ లెస్‌లు మాత్రమే వినియోగించాల్సి ఉంది. సాధారణంగా ఈ విషయంలో చిన్న పిల్లల వైద్యులకు స్పష్టమైన అవగాహన ఉన్నప్పటికి పిల్లల బరువు ఆధారంగా సిరఫ్‌ల మోతాదును ఉపయోగిస్తారు. కొంత మంది తల్లిదండ్రులు పిల్లలు ఎక్కువగా దగ్గుతున్న క్రమంలో అధిక డోస్ ఇవ్వటం వల్ల సమస్యలు సైతం ఎదురవుతాయి. ఈ క్రమంలో యాంటీ బయాటిక్స్ అధికంగా వాడటం కూడా అంత మంచిది కాదు. 1980లోనే డైఇథైలిన్ గ్లైగ్లైకోల్, ఇథైలిన్ గ్లైగ్లైకోల్ కాంబినేషన్‌లో తయారుచేసే సిరఫ్‌లను నిషేదించారు. అప్పట్లో ఈ కాంబినేషన్‌తో తయారైన సిరఫ్‌లతో కోల్‌కతాలో మరణాలు సైతం సంభవించాయి. అప్పటి నుంచి దేశంలో ఆ కాంభినేషన్‌తో తయారయ్యే సిరఫ్‌లను నిషేదించిన అనంతరం ఆఫ్రికాలో వాడిన సిరఫ్‌లు ప్రస్తుతం దేశంలో ఎక్కడా వినియోగించనందున ఎలాంటి భయాందోళనలు చెందవద్దని ఫీడియాట్రిక్, నిలోఫర్ దవాఖాన ప్రొఫెసర్ డాక్టర్ ఉషారాణి సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా వైద్యుడి ప్రిస్క్రిప్షన్ ఆధారంగానే 6 ఏండ్ల లోపు పిల్లలకు దగ్గు, జలుబు సందర్భంలో సిరఫ్‌లను ఎట్టి పరిస్థితులలో ఎక్కువగా వాడరాదు. ఏడాది లోపు శిశువులకు కాఫ్ కోల్డ్ సిరఫ్‌లను అసలే వినియోగించకూడదు. దగ్గు తీవ్రంగా ఉన్న సందర్భాల్లో తరచు నీరు తాగించడం, పిల్లలకు యాంటి బయోటిక్స్ ఇవ్వకుండా ఉంటే మంచిది. ఏది ఏమైనా నిరక్షరాస్యులైనా, అక్షరాస్యులైనా పిల్లల ఆరోగ్య విషయాల్లో వైద్యుడి సలహాలు, సంప్రదింపులు, సూచనల మేరకే మందులను వినియోగిస్తే వ్యాధుల బారి నుండి కాపాడుకోవటానికి ప్రాణాపాయాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# క్షణికావేశంలో యువకుడు ఆత్మహత్య

## -భార్యభర్తల మధ్య మనస్పర్థలే కారణం



రఘునాథపాలెం అక్టోబర్ 7 ప్రభాతవార్త: క్షణికావేశంలో భార్యభర్తల మధ్య మనస్పర్థల మధ్య ఓ యువకుడు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోయచలక గ్రామానికి చెందిన కొరకొప్పుల కార్తీక్ (23) శుక్రవారం ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. స్థానికంగా నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకొని జీవిస్తున్న కార్తీక్ ఆత్మహత్యపై తల్లి కొరకొప్పుల జంగం ఇచ్చిన ఫిర్యాదు వివరాలను పోలీసులు తెలిపారు. కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి గ్రామానికి చెందిన దేవళ్ళ రమాదేవి అనే ఆమెను తాళి కట్టుకొని పెండ్లి చేసుకున్నాను అని చెప్పి వారిద్దరు కోయచలక ఒకే ఇంట్లోని వేరే గదిలో విడిగా కాపురం పెట్టుకొని జీవిస్తున్నారు. ఉదయం 8 గంటల సమయంలో తల్లి కూలీ పనులకు వెళ్లిన అనంతరం కార్తీక్ ఇంట్లో దూలానికి చీరతో ఉరివేసుకొని మృతి చెందాడు. ఈ సమాచారం పని ప్రదేశంలో ఉన్న ఆమెకు అందించిన వెంటనే ఇంటికి వచ్చి జరిగిన విషయం తెలుసుకోగా భార్యభర్తల మధ్య గొడవ జరిగిందని పేర్కొంది. భార్యను జాస్తిపల్లి వెళ్లి అక్కడ ఉన్న సామాన్లు తీసుకురమ్మని ఒత్తిడి చేయడంతో పుట్టింట్లో అన్ని సామాన్లు వదులుకొని భర్తవెంట వచ్చిన తాను అక్కడకు వెళ్లలేనని చెప్పడంతో భార్యతో ఘర్షణ పడ్డాడు. భర్తగా తాను చెప్పిన మాటలు వినవా అంటూ కోపోద్రిక్తులై క్షణికావేశంలో ఇంట్లోకి వెళ్లి ఉరిపెట్టుకొని మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు మిట్టపల్లి లాలమ్మ తెలిపింది. తన కుమారుడు మరణంపై తనకు ఎటువంటి అనుమానాలు లేవని విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరింది. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేతసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చిట్టీ డబ్బులు,అప్ప డబ్బుల ఎగ్గొట్టిన కుటుంబాన్ని చెట్టుకు కట్టేసిన బాధితులు





ఇల్లందురూరలల్,,ప్రభాతవార్త: చిట్టీలు నిర్వహించి అ డబ్బుల ఇవ్వకుండ ఎగ్గొట్టడంతో పాటు,సొంత అవసరాల కోసం డబ్బులు వడ్డీకీ తీసుకోని ఇవ్వకుండా ఊరు వదలి పారిపోయి తిరిగి వచ్చిన శంకరయ్య అనే కుటుంబాన్ని స్థానిక బస్తీ వాసులు శుక్రవారం పట్టుకోని చెట్టుకు కట్టేవేసిన సంఘటన మండలంలోని సంజయ్ నగర్‌లో చోటు చేసుకుంది.స్థానికులు,బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి,గత కొన్నేళ్ళుగ ఇదే ప్రాంతంలో శంకరయ్య అనే వ్యక్తి వారి కుటుంబ సభ్యులు చిట్టీలు నిర్వహించేవారన్నారు.మొదట్లో నమ్మకంగ అందరికి చిట్టి డబ్బులు ఇచ్చి వారిని నమ్మెలే చేసుకోని నమ్మది,నమ్మెదిగా మోసం చేయటం మొదలు పెట్టారన్నారు.దాదాపుగ 30 నుంచి 40 మంది బాధితులకు చెందిన దాదాపు రూ 2 నుంచి రూ.3 కోట్లు ఎగ్గొట్టి ఊరు వదలి వెళ్ళిపోయ్యారన్నారు.చాల రోజుల తరువాత వారు తిరిగి రావటంతో అగ్రహించిన బాధితులు వారని నిలదీయతటంతో వారు సైతం వారితో వాగ్వేవాదాని దిగినట్లు తెలిపారు.

దీంతో బాధితులందరు కలిసి వారిని చెట్టుకు కట్టేసేరు.ఈ విషయం తెలసుకున్న పోలీసులు అక్కడికి చేరుకోని శంకరయ్య చేసిన తప్పుకు భార్యను,వారి కుటుంబసభ్యులను ఇబ్బంది పెట్టవద్దంటు బాధితులకు సర్ధి చెప్పి ఏదైన ఉంటే న్యాయపరం సాధించుకోవాలన్నారు.

# మనస్థాపంతో పురుగుల మందు సేవించి గృహిణి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : మండల పరిధిలోని నడికుడి గ్రామానికి చెందిన మిట్ట హేమలత (26) అనే గృహిణి మనస్థాపంతో పురుగుల మందు సేవించి మృతిచెందిన సంఘటన మండల పరిధిలో జరిగింది. మృతురాలు తల్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుక్కునూరు మండలం మర్రిపాడు గ్రామానికి చెందిన కంగాల తులసమ్మ దుమ్ముగూడెం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. తన కుమార్తె హేమలతను 2014వ సంవత్సరంలో నడికుడి గ్రామానికి చెందిన మిట్ట ప్రసాద్‌కు ఇచ్చి వివాహం చేశామని, వారికి ఇద్దరు సంతానం ఉండగా దసరా పండుగకు పుట్టింటికి వెళ్తానని హేమలత భర్తను అడగగా పండుగ తరువాత పంపుతానని చెప్పడంతో ఈ నెల 5వ తేదీ రాత్రి మనస్థాపం చెంది పురుగుల మందు తాగింది. అపస్మారక స్థితిలో ఉన్న హేమలతను చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి కుటుంబసభ్యులు తరలించి హేమలత తల్లికి సమాచారం అందించారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందిందని, కేవలం పండుగకు పుట్టింటికి పంపలేదనే మనస్థాపంతోనే పురుగుల మందు సేవించి మృతిచెందినట్లు ఈమె మృతిపట్ల ఎటువంటి అనుమానాలు లేవని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో మృతిరాలి తల్లి ఫిర్యాదు చేసింది. దీంతో దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వీఆర్‌ఏలకు నిత్యావసర సరుకులు పంపిణీ




ముదిగొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త : మండలంలో 75రోజులుగా సమ్మె చేస్తున్న వీఆర్‌ఎలకు ముదిగొండ మండల తహాశీల్దార్ శిరీష, డిప్యూటీ తహాశీల్దార్ దామోదర్, వీఆర్‌ఏలకు మద్దతు తెలిపారు. అనంతరం వారికి నిత్యావసర సరుకులను, 25కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్సిపెక్టర్‌లు ,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముదిగొండ,అక్టోబర్ 7, ప్రభాతవార్త : విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని పారిశ్రామిక వినియోగదారులు ఈ నెల 8వ తేదీ ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ లైన్ మరమ్మత్తులు కారణంగా విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది. ఎబి ఎస్‌డబ్ల్యుఐటీసీహెచ్‌ఇఎస్ మరమ్మత్తు, లన్స్ మైంటైనెస్, లైన్లకు అడ్డు వచ్చిన కొమ్మలను నరకడం జరుగుతుందని ఎఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కొత్తగా 5 చౌక దుకాణాలు మంజూరు

ముదిగొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త : ముదిగొండ మండల పరిధిలో వివిధ ప్రాంతాలలో కొత్తగా మంజూరైన 5 చౌక దుకాణాలకు సంబంధించి చౌక దుకాణం డీలర్ల నియామకం కొరకు రెవిన్యూ డివిజనల్ అధికారి, ఖమ్మం వారిచే ప్రకటనల ఇవ్వనైనది. కావున అర్హత కలవారు ఈనెల 14వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని ముదిగొండ తహాశీల్దార్ శిరీష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## సీపీఐ సీనియర్ కార్యకర్త వంగాల మృతి



బోనకల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త : మండలంలోని మోటమర్రి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ కార్యకర్త వంగాల వెంకటేశ్వర్లు (72) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మృతదేహానికి సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పార్టీ పతాకాన్ని కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ శాఖ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, సీపీఐ నాయకులు వంగాల కృష్ణ, మరీదు మల్లయ్య, మర్రి శ్రీను, మాజీ ఎంపీపీ చిట్టిమోదు నాగేశ్వరరావు, కేతినేని నాగేశ్వరరావు, టీఆర్‌ఎస్ నాయకులు బంధం నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకలు మందా చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన డ్యాగల శ్రీనివాస్

ఖానాపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన పోతుల రామలక్ష్మి అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మరణించడంతో డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, గోక రామస్వామిలు మృతదేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పలు షాపుల్లో చోరీకి యత్నం

చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త పలు షాపుల్లో కొంత మంది వ్యక్తులు చోరికి యత్నించిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి చెన్నారావుపేటలోని ఉప్పరపల్లి రోడ్డులో ఉన్న తెలంగాణ చికెన్ సెంటర్‌లో చొరపడ్డారన్నారు. అలాగే పక్కనే ఉన్న మహ్మద్ వసీం పాన్‌షాపులో చోరికి యత్నించారన్నారు. బస్టాండు సెంటర్‌లో ఉన్న తిరుతం రాజు హోటల్‌లో వెనుకనుండి చొరబడి గల్లా పెట్టెను ఎత్తుకెళ్లారన్నారు. దీని మూలంగా కొంత నగదు అపహరణకు గురైందన్నారు. పండుగ ముగిసాక వరుసగా సమీపంలోని మూడు షాపుల్లో దొంగతనాలు జరగడం స్థానికులను భయాందోళనలకు గురి చేస్తోంది. రాత్రి పూట బందోబస్తు చేపట్టాల్సిన పోలీసులు అందుబాటులో లేకపోవడం దొంగతనాలకు దారి తీస్తుందం టున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఇలాంటి వాటిపై దృష్టి పెట్టి తగిన బందోబస్తు ఏర్పాటు చేసి బాధ్యులను పట్టుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అన్నారుగూడెంలో గుండెపోటుతో ఒకరి మృతి



తల్లాడ, అక్టోబర్ 7, ప్రభాతవార్త తల్లాడ మండలం అన్నారుగూడెంకు చెందిన సోదా రామారావు(40) శుక్రవారం గుండెపోటుతో మరణించారు. ఆటో డ్రైవర్‌గా జీవనం కొనసాగించే రామారావు ప్రజలతో ఎంతో సౌమ్యంగా ఉండేవారు. రామారావుకు బార్య, కుమారుడు, కుమార్తె ఉండగా గ్రామంలో విషాదం నెలకొంది.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 7 ఆర్టీసి బస్సు ఢీకొన్న సంఘటనలో నరసింహారావుపేట గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. నరసింహారావుపేటకు చెందిన గోపిశెట్టి వంశీ( 19) ఇంటర్ పూరి్త చేసుకుని బిఫార్మసీలో చేరేందుకు సోమవారం సిద్ధం అవుతున్న తరుణంలో బస్సు మృతు వ్యు రూపంలో రావడంతో వంశీ మృతిచెందాడు. రోడ్డు ప్రమాదంలో తల గుర్తుపెట్టలేని పరిస్తితిలో ఉండటంతో కుటుంబసభ్యుల రోదన వర్ణనాతీతంగా మారింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# అలుపెరగని శ్రామికుడు గల్లా నాగభూషయ్య

-శ్రహక్రమశిక్షణే అవార్డుకి అర్హత

-సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రశంస

బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::



అలుపెరగని శ్రామికుడు గల్లా నాగభూషయ్య అని ఐటీసీ ఉన్నతాధికారులు పలు కార్మిక సంఘాల నాయకులు కొనియాడారు. మండల పరిధిలోని సారపాక ఐటీసీ ఫంక్షన్‌హాల్‌లో గురువారం టిఎన్‌టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరణ సన్మాన కార్యక్రమంలో ఆయనను ఘనంగ సన్మానించారు. ఈ సందర్భంగా ఐటీసీ ఉన్నతాధికారులు, ఐటీసీలోని పలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ .. శ్రమక్రమశిక్షణ కృషి పట్లుదల ఆయనకు శ్రమశక్తి అవార్డు రావడానికి మూల కారణమయ్యాయని ప్రశంసించారు. ఆది నుండి టీడీపీ వ్యవస్థాపకులు ఎన్‌టీఆర్‌ను ఆరాధిస్తూ బాలయ్యను అభిమానిస్తూ చంద్రబాబుకు జై కొడుతూ ఒకే పార్టీ మాట ఒకే మాట నినాదంతో ఏ లాభాపేక్ష ఆశించకుండా నాటి నుండి నేటి వరకు నిబద్ధతతో ఉన్నారని తెలిపారు. నాగభూషయ్య మాత్రం నైతికతతో తాను నమ్మిన సిద్ధాంతానికి లోబడి ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోస్ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, టిఎన్‌టీయూసీ అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, టిఎన్‌టీయూసీ మిత్రపక్ష వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు టిఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, ఐటీసీ ఉన్నతాధికారులు శాంకిరణ్, సిద్ధార్ధమహంతి, ఐటీసీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి చెంగల్‌రావుతో పాటు పలువురు అధికారులు, ఐటీసీలోని పలు యూనియన్, కార్మిక సంఘాలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 49వ రోజుకు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలో గోదావరి వరద బాధిత గ్రామాలకు పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్ పరిహారం అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 49వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలలో కేవీ రమణ, కుంజా వెంకటరమణ, ఎస్కే గౌస్యభేగం, గనేబోయిన కోటేశ్వరి, ఎస్. కే. నవాబీ, ఎస్కే నజీరుద్దీన్, హోటల్‌రెడ్డి, బండ్ల శ్రీను, పాల్గొన్నారు.

## పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సీతారాములు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని సారపాక ఐటీసీ ఫంక్షన్ హాల్ నందు గల్లా నాగభూషయ్య పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొని సన్మానించి భగవద్గీతను బహూకరించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ .. క్రమశిక్షణ, పట్టుదల, ప్రశ్నించేతత్వం, యూనియన్ పట్ల అంకితభావం, ఆత్యాత్మిక భావాలు కలిగిన వక్తి గల్లా నాగభూషయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటరెడ్డి, ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరి యారం పిచ్చిరెడ్డి, ఐటీసీ ఔఎన్‌టీయూసీ అధ్యక్షులు గోనె రామారావు, ఐఎన్‌టీయూసీ సభ్యులు బొడ్డు నర్సింహారావు, బొడ్డు నాగరాజు, సైదుబాబు, అఖిల భారత యాదవ మహాసభ యువజన అధ్యక్షులు గొడపర్తి రాంబాబు, డేగల ధర్మయ్య, వివిధ యూనియన్‌ల నాయకులు, కార్మికులు, బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం పీఏసీఎస్‌లో నూతన రుణాల పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం సహకార వ్యవసాయ పరపతి సంఘం (పిఏసీఎస్ )లో నూతన సభ్యులకు రుణాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం సొసైటీ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి చేతులమీదుగా జరిగింది. సంఘంలో 300ల మంది రైతులకు డీసీసీబీ బ్యాంకు సేవింగ్ ఖాతాలో రైతులకు ఋణాలు జమ చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రుణాలను చెల్లించి ప్రభుత్వం చెల్లించే వడ్డీ రాయితీని పొందవచ్చునని ఆయన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవో ముత్తయ్య, కార్యాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఓటుకు ఆధార్‌ను తప్పక అనుసంధానం చేసుకోవాలి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు ప్రతి వ్యక్తి తన ఓటుకు ఆధార్‌కార్డును తప్పకుండా అనుసంధానం చేసుకోవాలని తహసిల్దార్ భగవాన్‌రెడ్డి సూచించారు. శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఓటర్ ఐడీని ఆధార్‌కార్డును ఫారం -6బీతో అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. స్థానికంగా ఉండే పోలింగ్ బూత్ అధికారి దగ్గర, అంగన్‌వాడీ కార్యకర్త దగ్గర, మీ సేవా కేంద్రాలలో ఈ అనుసంధాన ప్రక్రియను చేసుకోవచ్చని తెలిపారు. అ దేవిధంగా ఎవరైనా తమ మొబైల్ ఫోన్‌లో ఓటర్ హెల్ప్‌లైన్ అనే యాప్ నుండి కూడా అనుసంధానం చేసుకోవచ్చునని వివరించారు. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో ఎన్‌వీఎస్‌పీ వెబ్‌సైట్‌లో ఓటును పరిశీలించుకుని ప్రస్తుతం నివాసం ఉండే ప్రాంతంలోని పోలింగ్ స్టేషన్‌కు ఓటును మార్చుకునేందుకు ఫామ్ -8ఏలో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఓటర్ ఐడీతో ఆదార్‌ను అనుసంధానం చేసుకోకపోతే సదరు ఓటరు స్థానికంగా లేనట్లు భావించి ఓటును తొలగించే అవకాశం ఉందని తెలిపారు.

## ఏజెన్సీలో పోలీసుల విస్తృత తనిఖీలు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:

మండలంలోని ఏజెన్సీ ఏరియాలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమళ్ల గ్రామంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్ ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులతో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు ఖచ్చితంగా తప్పనిసరిగా వాహన కాగితాలు హెల్మెట్, పెట్టుకోవాలని వాహనదారులకు పలు సూచనలు ఇచ్చారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 100కు డయల్ చేయాలని, వివరాలు తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. అయితే ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ పార్టీ పోలీసులతో ఈ విధంగా వాహనాలు తనిఖీలు నిర్వహించడంతో ప్రజలంతా ఏం జరుగుతుందో అని షాక్‌కు గురయ్యారు. అయితే ఏజెన్సీలో మావోయిస్టుల ప్రభావాన్ని తగ్గించేందుకు, లేదా వేరే ఇతర కారణాలు ఏమో కానీ పోలీసులు అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించడంతో అసలు విషయం ఏంటో తెలియరాలేదు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని దుమ్ముగూడెం, లచ్చిగూడెం విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తులు చేపడుతున్నట్లు ఉదయం 8.30 నుండి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దుమ్ముగూడెం విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగ దారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:


మండలంలోని రేగళ్ల - గట్టుమళ్ల రహదారిలో ఎస్సై ప్రవీణ్ వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఆటోలో ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## 10 నుంచి పాఠశాలలు పున: ప్రారంభం

- డీఈవో సోమశేఖరశర్మ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:

బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా గత నెల 26వ తేదీ నుంచి ఈ నెల 9వ తేదీ వరకు పాఠశాలలకు సెలవులు ప్రకటించిన నేపద్యంలో సోమవారం నుంచి పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ తెలిపారు. శుక్రవారం ఆయన 'వార్త' విలేఖరితో మాట్లాడుతూ... దసరా సెలవుల అనంతరం తిరిగి సోమవారం నుంచి జిల్లాలోని అన్ని పాఠశాలలు తెరుచుకుంటామని, 10వ తేదీ నుంచి ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు అందరూ హాజరుకావాలని, ఉపాధ్యాయులు గైర్హాజరైతే సహించేది లేదన్నారు. ఇప్పటి వరకు యూనీఫాం అందని వారికి తక్షణమే ఏకరూప దుస్తులు అందించాలని, అదే విధంగా పాఠ్యపుస్తకాలు అన్ని అందుబాటులో ఉంచాలని చెప్పారు. సోమవారం నుంచి మద్యాహ్న భోజనం కూడా అందించాలని ఆదేశించారు. దసరా సెలవుల్లో పదవ తరగతి విద్యార్థులకు తరగతులు మిస్‌కాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా ఆన్‌లైన్ తరగతులు నిర్వహించినట్లు చెప్పారు.



# బిందేతీర్థంతో వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామికి తిరుమంజన సేవ





*గార్ల, అక్టోబర్7 ప్రభాతవార్త:*
వేదపండితుల వేదమంత్రాల, సన్నాయి మేళతాళాల నడుమ స్థానిక పాఖాల యేటి గంగాజలం బిందేద్వారా తెచ్చిన తీర్థాన్ని శ్రీవెంకటేశ్వరస్వామికి అభిషేకం (తిరుమంజనసేవ) చేసి పెండ్లీకుమారునిగా వైభవంగా ముస్తాబు చేశారు. తిరుమల తిరుపతి నుండి స్వయానా వెంకటేశ్వరస్వామి వేటమార్గాన వచ్చి మండల పరిధి మర్రిగూడెం గ్రామసమీపాన కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వరస్వామి నేటి శనివారం నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆనవాయితీగా శుక్రవారం స్వామివారికి బిందే తీర్థం తీసుకరావడం జరిగింది. ప్రతియేటా ఆయనవాయితీగా జరుగుతున్న ఈకార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయశాఖ జిల్లా కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత, ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, కమిటి సభ్యులు, మేజర్‌పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, అర్చకులతో కలిసి సన్నాయి, మేళతాళాలతో పాఖాలయేటిని చేరుకున్నారు. ఈసందర్భంగా వేదపండితులు వేదమంత్రాలు ఉచ్చారణతో ప్రత్యేక పూజలు నిర్వహించి గంగాజలాన్ని బిందేతీర్థంగా తీసుకొని ప్రధాన పురవీధుల గుండా ప్రదర్శించుకుంటు స్వామివారి ఆలయాన్ని చేరుకున్నారు. ఆలయంలో సన్నాయి, మేళతాళాలు నడుమ వేదపండితులు వేదమంత్రాల ఉచ్చరిస్తు స్వామి వారిని బిందేతీర్థంతో అభిషేకం చేశారు. పట్టువస్త్రాలు సమర్పించి, పూలమాలలతో వైభవంగా అలంకరించి పెండ్లీకుమారునిగా ముస్తాబు చేశారు. మర్రిగూడెం స్వామివారి ఆలయ కల్యాణమండపంలో 9న ఆదివారం భూదేవి, శ్రీదేవిలతో కన్నుల పండువగా నిర్వహించనున్న కళ్యాణ మహోత్సవానికి శనివారం సాయంత్రం స్థానిక ఆలయం నుండి మేళ తాళాలతో ప్రత్యేక రథంపై బయలు దేరనున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి మాళోత్ రమేష్, పుల్లఖండం రమేష్‌బాబు, శ్రీనివాసగుప్తా, పానుగంటి రాధాకృష్ణ, రామారావు, తిరుమల తిరుపతి దేవస్థాన ప్రచార కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, వంశపారంపర్య అర్చకులు యాదగిరిస్వామి, రాముస్వామి, శ్రీధర్‌స్వామి, రామస్వామి, కాండూరి లక్ష్మీనారాయణ చారీలు, భక్తులు, తదితరులున్నారు.




## ఆళ్ళపాడులో డ్రైడే-ఫ్రైడే నిర్వహణ



*బోనకల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :*
బోనకల్ మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో శుక్రవారం డ్రైడే-ఫ్రైడేలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ఎంపీడీవో వేణుమాదవ్‌లు పాల్గొని గ్రామంలో ఇళ్ళను,పరిసరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డెంగ్యూ దోమల పట్ల అప్రమత్తంగాఉండాలని, వరానసల సీజన్‌లో వచ్చుటువంటి డెంగ్యూ, మలేరియా నుండి ముందు జాగ్రత్తలతో కాపాడుకోవాలని, ఇండ్లలో ఉన్నటువంటి పాత టైర్లు, కొబ్బరిబోండాలు,నీటిపంపు లపై ఉన్న తొట్లను పరిశీలించారు. అనంతరం వారికి సలహాలు, సూచనలు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేని యెడల ఆరోగ్య పరిస్దితులు క్షిణిస్తాయని ఎంపీడీవో వేణుమాదవ్ తెలిపారు. గ్రామంలో తనిఖీలు చేయడం వలన గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇటువంటి కార్యక్రమం చేయడం మంచిదని సర్పంచ్ మర్రి తిరుపతిరావు కొనియాడారు. అనంతరం నర్సరీని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పరశురామ్, అంగన్వాడీ టీచర్ పద్మ, గౌరమ్మ, హుస్సేన్‌బీ, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ సైదాబి, ఆశా కార్యకర్తలు కళావతి, రత్నకుమారి, పంచాయితీ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైనవారికి ప్రభుత్వం ఫించన్లు మంజూరు చేయాలి

*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:*
అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఫించన్లు మంజూరు చేయాలని మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు యల్ది మల్లయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అమనగల్ గ్రామంతో పాటు బలరాం తండా గ్రామ పంచాయితీలో జెడ్పీటీసి లునావత్ ప్రియాంకతో కలిసి నూతనంగా మంజూరైన ఫించను కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు



57 సం॥లు నిండిన వారికి వృద్దాప్య ఫించను ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు పూర్తి స్థాయిలో అమలు చేయకుండా నామమాత్రంగానే మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అనేకమంది అర్హులైన లబ్ధిదారులు ఫించన్ల మంజూరు కొరకు అధికారుల చుట్టూ తిరుగుతున్నారని ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి ఫించన్లు మంజూరు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పూజరి మంగమ్మ, ఇస్లావత్ నీలవేణి, పంచాయితీ కార్యదర్శులు ఉపేందర్, నరేష్, ఉపసర్పంచ్ అనిల్, వార్డు సభ్యులు శోభ, దస్రు, దామోదర్, ఐలయ్య, శ్రీను, పూజరి వెంకన్న, హరి, పాల్గొన్నారు

## కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటు

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*
అమరజీవి ధర్మన్న కాలనీ మాజీ సహాయ కార్యదర్శి బోళ్ల కృష్ణయ్య మృతి చెందడం బాధాకరమని ఆయన మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదరి ్శ విజయ్ సారధి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధర్మన్న కాలనీలో మృతి చెందిన కృష్ణయ్య మృతదేహానికి పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య ధర్మన్న కాలనీ కార్యదర్శిగా సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యునిగా పనిచేసి ప్రజాసమస్యలపై ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్, పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సామలక్ష్మి, ఎండీ



ఫాతిమా, రవీందర్, మంద శంకర్, తండ శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి సీపీఎంలోకి చేరిక



*బోనకల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :*
మండలంలోనఇ గోవిందాపురం ఎల్ గ్రామంలో బీఆర్ఎస్ నుంచి సీపీఎం పార్టీలోకి కుక్కల పుల్లయ్య అతని కుటుంబ సభ్యులు శ/క్రవారం సీపీఎం సీనియర్ నాయకులు సొసైటీ అద్యక్షులు మద్దినేని వీరభద్రరావు, సీపీఎం మండల కమిటీ సభ్యులు ఉమ్మనేని రవి, సీపీఎం సీనియర్ నఆయకులు గ్రామ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీతల ఆద్వరనయంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పశువులు వింత వ్యాధితో బెంబేలెత్తుతున్న రైతులు

*మరిపెడ, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*
మండలంలోని వీరారం గ్రామంలోని రైతులు దుస్స చిన్నలాలు, దుస్స పెద్ద నర్సయ్య, బొల్లం చిన్న నర్సయ్యకు చెందిన పశువులకు వింత వ్యాధి సోకింది. పశువులు సరైన నీరు, మేత మేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పశువుల శరీరంపై దద్దులు వచ్చి భరించలేకపోతున్నాయని రైతులు వాపోతున్నారు. పశువైద్యాధికారులను సంప్రదించడంతో వారు పశువులను ఆసుపత్రికి తీసుకురమ్మనడంతో అది సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేస్తున ఆనరు. ఇప్పటికైన పశువైద్యాధికారులు స్పందించి మా గ్రామానికి చేరుకొని పశువులను పూర్తి స్థాయిలో పరీక్షించి వైద్యం సకాలంలో అందించి పశువులను ఈ వింత వ్యాధి నుండి రక్షించాలని గ్రామ రైతులు కోరుతున్నారు.



## కొనసాగుతున్న బీమా సిబ్బంది సమ్మె

*మహబూబాబాద్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*
గత కొన్ని రెజులుగా జీవిత భీమా సంస్థలో (ఎల్ఐసి) పనిచేస్తున్న సిబ్బందుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరుతూ సమ్మకు దిగారు. దీంతో శుక్రవారం జిల్లా కేంద్రంలోని జీవిత భీమా సంస్థ కార్యాలయంలో ప్రతి శుక్రవారం చేపట్టే నిరసన కార్యక్రమంలో భాగంగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వరంగల్ డివిజన్ లియాఫీ ట్రెజరర్ బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ పాలసీదారులు సంస్థలో పనిచేస్తున్న ఏజెంట్ల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఇప్పటికైనా జీవిత భీమా సంస్థపై ప్రజలకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు.

ఈ సందర్భంగా సంస్థ సీనియర్ నాయకులు యర్నం శ్రీరాములు మాట్లాడుతూ పాలసీదారులపై జిఎస్టీ రద్దు చేయాలని, 5 సం॥లు లాప్స్ అయిన పాలసీలను పునరుద్దరించాలని, ఏజెంట్ల గ్రాట్యుటీ పెంచాలని పోస్టర్ల ప్రింట్ విధానం రద్దు చేసి సంస్థ కార్యాలయంలోనే ప్రింట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె. మదార్, వెంకన్న, సత్యనారాయణ, రబ్బాని, ఖలీం, మల్లయ్య, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## జోషి చిత్రపటానికి నివాళి

*బోనకల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :*



జిల్లా సీపీఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్ తండ్రి జోషి ఇటీవల స్వర్గస్తులైనారు. శుక్ర వారం రావినూతల గ్రామంలో వై విక్రమ్‌ని వారి ఇంటివద్ద కలిసి స్వర్దీయ జోషి చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో వీరపనేని అప్పారావు, నున్నా రవికుమార్, ఏలూరు నాగేశ్వరరావు, పెరుమలపల్లి విజయరాజు, చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, గిరవి రాథోడ్, కోటమర్తి సుదర్శన్, అనంత్, ఉపేందర్‌గౌడ్, చావా కిరణ్, నెల్లూరు కోటేశ్వరరావు, దుద్దుకూరు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




# దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించనున్న కేసీఆర్

జూలూంరుపాడు, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:

దేశ రాజకీయాల్లో తెలంగాన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కీలకపాత్ర పోషించనున్నారని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. శుక్రవారం జూలూరుపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన ప్రాణాలను పణంగా పెట్టి కేసీఆర్ తెలంగాణను సాధించారని, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక వినూత్నమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడారు. దేశ ప్రజలందరూ కేసీఆర్ నాయకత్వాన్ని ఆహ్వానిస్తున్న తరుణంలో తెలంగాణ ఖ్యాతిని నలుమూలల వ్యాప్తి చేసేందుకు టీఆర్ఎస్



పార్టీని, బీఆర్ఎస్‌గా నామకరణం మార్చి జాతీయ పార్టీగా విజయదశమి శుభదినాన ప్రకటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ లావుడ్యా సోని, చౌడం నరసింహారావు, ఎల్లంకి సత్యనారాయణ, వేల్పుల నరసింహారావు, నున్నా రంగారావు, సర్పంచ్ కిసన్ లాల్, రామిశెట్టి రాంబాబు, నాగేశ్వరరావు, దొండపాటి వాసు, మాసినేని సత్యం, షేక్ సుభాని,ఇ మోదుగు రామకృష్ణ, పనితి వెంకటేశ్వర్లు, చాపలమడుగు రాంమూర్తిలు పాల్గొన్నారు.

## జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలిని కలిసిన ముస్లీంలు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:



జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలు షహాజాదిబేగంను చర్ల మండల దావత్ ఇ దీన్ ముస్లీం కమిటీ ఉపాధ్యక్షుడు జాకీర్‌హుస్సేన్ కలిసి వినతి పత్రం అందించారు. చర్ల మైనార్టీ సమస్యలను వివరించారు. చర్ల ఈద్గా షాదీఖానా స్థలం గురించి సర్వే జరిపి హద్దులతో కొలిచి ఇప్పించాలని నిధులు మంజూరు చేయాలని, కాలయాలన చేయకుండా త్వరగా సర్వే చేయించగలరని వినతి పత్రం అందించారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు పది రోజుల్లో పూర్తి చేసి వివరణ పంపాలని ఆమె ఆదేశించారు.

## మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

కొత్తగూడెం, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా నెలకొని ఉన్న మైనార్టీల సమస్యలను కేంద్ర స్థాయిలో, రాష్ట్ర, జిల్లాస్థాయిలో పరిష్కారానికి కృషి చేయాలని ప్రధానమంత్రి 15 పథకాల సూత్రం జిల్లా సభ్యుడు ఎండీ యాకూబ్‌పాషా జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలు సయ్యద్ షహజాదీబేగంను శుక్రవారం కోరారు. కలెక్టరేట్‌లో కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఆయన పాల్గొని మైనార్టీల సమస్యలను వివరించారు. జిల్లాలో ఉన్న మైనార్టీ గురుకులాలకు పక్కా భవనాలు నిర్మాణానికి కేంద్ర మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా నిధులు కేఉటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రధానమంత్రి 15 సూత్రాల పథకం సమీక్షలను ప్రతీ మూడు నెలలకు ఒకసారి నిర్వహజంచాలని అన్నారు.



## రుక్మిణి అంత్యక్రియల్లో పాల్గొన్న కూరపాటి

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:



మహామహానాడు నాయకురాలు గుడివాడ రుక్మిణి ఆకస్మిక మరణం కుటుంబానికి తీరనిలోటని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు కూరపాటి రవీందర్ అన్నారు. శుక్రవారం జరిగిన ఆమెఅంత్యక్రియల్లో ఆయన పాల్గొని నివాళులర్పించారు. ఆయన వెంట దళిత సంఘాల నాయకులు కేకే శ్రీనివాస్, గుడివాడ రమేష్, కృష్ణ, రమేష్, శ్రావణ్, పాలశెట్టిగౌతమ్, బజ్జీ వినయ్, పాన్‌షాప్ భాస్కర్, నిఖిల్, నక్కిడపు రవి, ఆనంద్, గోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబురావును సన్మానించిన మాదిగ జేపీసీ నాయకులు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:



అమృత ఆస్పత్రి వైద్యులు ఎండీ డాక్టర్ ఇరుకు బాబురావును మాదిగ జేపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు సన్మానించారు. జిల్లా కేంద్రంతో అమృత ఆస్పత్రిని ఏర్పాటు చేసి కోవిడ్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించారని అన్నారు. ఆస్పత్రిని ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శాలువ కప్పి సత్కరించారు. మోదుగు ఆదాం, వేల్పుల నరసింహారావు, మోదగు ప్రభాకర్, బన్ను, సంజీవరావు, గోపాలరావులు పాల్గొన్నారు.

## దీపావళి నాడు తెలంగాణ రక్షణ సమితి పార్టీని డిక్లేర్ చేస్తాం: నరాల

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజల ఆశయాలను, సిద్ధాంతాలను, తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ తెలంగాణ భవిష్యత్తును రక్షించే విధంగా మేధావులతో మేధోమణం చేసి ఏర్పాటు చేస్తున్న తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) పార్టీని త్వరలో ప్రకటిస్తామని తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల హక్కుల పరిరక్షన సమితి, తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ స్పష్టం చేశారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న తెలంగాణ మేధావులు, వివిధ దేశాలలో నివసిస్తున్న తెలంగాణ మేధావులు అందరి సమిష్టి నిర్ణయం మేరకు ఏర్పాటు చేస్తున్న పార్టీ తెలంగాణ రక్షణ సమితి పార్టీ అని, కేవలం తెలంగాణ ప్రజలను తెలంగాణ వాడే పరిపాలించాలని, మన నీళ్లు, మన నిధులు మన నియామకాలు మనమే పొందాలని, మన తెలంగాణ బంగారు తెలంగాణ కావాలనే ఆశయంతో సిద్ధాంతంతో టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

## సీజనల్ వ్యాధులపై కళారూపాల ప్రదర్శన

ములకలపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సమాచార పౌరసంబంధాల శాఖ సౌజన్యంతో తెలంగాణ సాంస్కతిక సారధి అలవాల కృపానందం కళాబృందం ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, హరితహారంపై గేయాలు, మిమిక్రీ, పల్లెసుద్దులు తదితర కళాకారులతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ప్రజలతో పాటు కళాకారులు ఎన్.వెంకటేశ్వర్లు, గురవయ్య, జాన్, అజయ్, మూస, మరియమ్మ, కౌసర్, అంజలి, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న ముత్యాలంపాడు వాగు

ములకలపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:

ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు శుక్రవారం సాయంత్రం ముత్యాలంపాడు వాగు ఉధృతంగా ప్రవహించడంతో రెండు వైపులా రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ ప్రాంతాల్లో ఏ చిన్న వర్షం వచ్చినా ఈ వాగుదాటనివ్వదు. వర్షాకాలం సీజన్‌లో రైతులకు, స్కూల్ పిల్లలకు ఇబ్బందులు తప్పడంలేదు. ములకలపల్లి మండల కేంద్రానికి రావాలంటే ఈ వాగు దాటి రావాల్సిందే. ఈ వాగు పరిసరాల్లో రాచన్నపేట, రాచన్నగూడెం, పాతజిన్నెలగూడెం, మోతుగూడెం, జిన్నెలగూడెం ఉన్నాయి. నిత్యావసర సరుకులు తీసుకోవడానికి అత్యవసర



పరిస్థితుల్లో హాస్పటల్‌కు జగన్నాధపురం రావాలంటే ఈ వాగు దాటి రావాల్సిందే. వాగుదాటే సమయంలో వాగులో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలూ కోకొల్లలు. ఈ లోలెవల్ చప్టాకు మోక్షం ఎన్నడో అప్పటివరకు ఈ గ్రామాల ప్రజలకు వర్షాకాలం సీజన్‌లో ఈ కష్టాలు తప్పేలా లేవు.

# వీధి దీపాలుగా సోలార్ లైట్లు



## ఏపూరులో ప్రారంభానికి సిద్ధం

**గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని ఏపూరు గ్రామపంచాయతి పరిధిలో విద్యుత్ వీధిలైట్ల సౌకర్యం లేని చోట సోలార్ సిస్టం ద్వారా వీధి దీపాలు వెలిగించేందుకు ఏర్పాట్లు చేసారు. ఏపూరు గ్రామం నుండి పక్కనే ఉన్న బ్రాహ్మణపల్లి గ్రామానికి వెళ్లే రహదారిపై, అదే విధంగా పంచాయతి పరిధిలోని కోడిపుంజులతండాకు వెళ్లే రహదారిపై విద్యుత్ వీధిలైట్ల సౌకర్యం లేకపోవడంతో వీధి దీపాలుగా సోలార్ లైట్లను బిగించారు.

నూతనంగా ఏర్పడిన ఏపూరు గ్రామపంచాయతి పరిధిలో గడచిన మూడు సంవత్సరాలుగా ఉన్న కొద్దిపాటి ఆర్థిక వనరులను ఉపయోగించుకోవడంతో పాటు దాతలు, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎంపి కవితల సహకారంతో సర్పంచ్ వాంకుడోతు మౌనికదిలీప్‌నాయక్ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం జిల్లాలోనే ఆదర్శంగా నిలవగా ఉన్నతాధికారుల ప్రశంసలు కూడా అందుకున్నారు. తాజాగా గ్రామపంచాయతి పరిధిలో విద్యుత్ దీపాలు అమర్చేందుకు అనువుగా లేని రహదారిపై 16 సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచారు. మహబూబాబాద్ ఎంపి కవిత సహకారంతో బ్రాహ్మణపల్లి రహదారిపై 8, కోడిపుంజులతండా రహదారిపై 8 సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. త్వరలో వాటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. తమ గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్తమ పంచాయతీల ఎంపికకు అధికారులు అంకితభావంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**జనగామటౌన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:**

జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీలను ఎంపిక చేస్తున్నందున అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ ఉత్తమ పంచాయతీల అవార్డుల ఎంపిక కై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించాడు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మూడు మండలాల్లో 27గ్రామాలలో అధికారులు విస్తృతంగా పర్యటించాలన్నారు. తాగునీరు, విద్య,వైద్యం మొదలగు అంశాలపై ప్రధాన దృష్టిపెట్టాలన్నారు. అదేవిధంగా పెన్షన్స్ నిత్యావసర వస్తువుల పంపిణీ విధానం, పర్యావరణ పరిశుభ్రతలపై పర్యవేక్షణ చేపట్టాలని నివేదికలు అందించాలన్నారు లోటుపాట్లను సవరించుకుంటు అభివృద్ధి దిశగా కొనసాగాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాయని జిల్లాను అగ్రగామిలో నిలిపేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, సీపీవో ఇస్మాయిల్, విద్యాధికారి రాము, జిల్లాపంచాయతీ అధికారి రంగాచారి, జిల్లా వైద్యాధికారి ఎ.మహేందర్, పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారిణి జయంతి, పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ మనోహర్, ఎల్‌డీఎం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై గొయ్యి

## ఇబ్బందుల్లో వాహనచోదకులు

**పెద్దవంగర,అక్టోబర్ 07,ప్రభాతవార్త**


రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్ల పనుల్లో కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు కుమ్మకై నాణ్యత లేకుండా నాసిరకంగా రోడ్లు వేస్తూ జేబులు నింపుకున్నారు.గ్రామాల నుండి మండలాలకు అనుసంధానం చేస్తూ మండల కేంద్రం నుండి బోమ్మకల్ వరకు రోడ్డును ప్రజల కోరిక మేరకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రోడ్డు మంజూరి చేశారు. కాని అధికారులు కాంట్రాక్టర్లు చేతివాటంతో నాసిరకంగా రోడ్డు వేసి చేతులు దులుపుకున్నారనే విమర్శలు వస్తున్నాయి.మండల కేంద్రం నుండి బోమ్మకల్ గ్రామానికి పోయే ప్రధాన రహదారి రెడ్డికుంట తండ గ్రామ శివారులో రహదారికి మొన్న కురిసిన వర్షానికి భారీ గోయ్యిపడింది.దీంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. వర్షపునీరు పోవడానికి ఏర్పాటు చేసిన మోరి వద్ద నీటి ప్రవాహానికి గోయ్యి ఏర్పడింది.ఇదే మార్గంలో నిత్యం బోమ్మకల్ నుండి మండల కేంద్రానికి వాహానాలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి.వాహనాలు వేగంగా వచ్చే సమయంలో,ఎదురు పడినప్పడు గోయ్యివద్ద ఇబ్బందులు పడుతున్నారు.రాత్రి వేళలో గోయ్యి కనపడక వాహనచోదకులు ప్రమాదాలకు గురైన ఘటనలు ఉన్నాయి. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రదినిధులు తక్షణ చర్యలు తీసుకోని మోరిపై పడ్డ గోయ్యి మరమ్మత్తులు చేయించి ప్రమాదాల బారిన పడకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# తోరణ పనుల ప్రారంభోత్సవానికి భూమి పూజ

*వేలేరు అక్టోబర్ 07 ప్రభాతవార్త :*

మండల కేంద్రం మేలేరులోని శ్రీరుద్ర రామేశ్వర స్వామి దేవాలయంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ కాయ త మాధవరెడ్డి ఆద్వర్యంలో కళాతోరణ పనుల ప్రారంభోత్సవానికి భూమి పూజ నిర్వహించారు అనంతరం శ్రీరుద్ర రామేశ్వర స్వామి ఆలయానికి 1973.74 వ సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్ధులు మార్చే నిర్మాణానికి అయ్యేఖర్చు అందిస్తామని తెలిపారు .ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, గ్రామపంచాయతీ సిబ్బంది,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఐజేయూ ఉపాధ్యక్షుడిగా సోమిడి అంజన్‌రావు

**హన్మకొండ కలెక్టరేట్, ప్రభాతవార్త**



సీనియర్ పాత్రికేయుడు సోమిడి అంజన్‌రావు హన్మకొండ జిల్లా(ఐజేయూ) ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హన్మకొండలోని ప్రెస్‌క్లబ్‌లో టియూడబ్ల్యూజే(ఐజెయూ) జిల్లా యూనియన్ ఎన్నికలు శుక్రవారి జరిగాయి. జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్నికైన హన్మకొండ జిల్లా వార్త బ్యూరో అంజన్‌రావుకి పాత్రికేయులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

# దసరా ఉత్సవాల నిర్వాహనలో జిల్లాఅదికారులు విఫలం

**హిందూ సాంప్రదాయాలపై టిఆర్ఎస్‌కు చిన్నచూపు**

**ఉర్సుదసరా ఉత్సవాల్లో అధికారపార్టీ దుర్వినియోగం**

**రాముడు లేకుండా రావణవధ చేయాలనుకోవడం మూర్కత్వం**

**వరంగల్ తూర్పు బిజేపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు**

*వరంగల్ అక్టోబర్07 ప్రభాతవార్త:*

టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చినంత ఈజీగా హిందూ సాంప్రదాయాలను మార్చాలని చూస్తే హిందూబంధువులు, భారతీయ జరతా పార్టీచూస్తూ ఊరుకోదని వరంగల్ తూర్పు బిజేపి ఇంచార్జి కుసుమ సతీష్ బాబు అన్నారు. ఉర్సు రంగలీల మైదానంలో గత ఏడుదశాబ్దాలుగా దసరా పండుగ సంథర్బంగా నిర్వహిస్తున్న రావణవధ ఉత్సవాలు రామరథం వచ్చాకేపారంభం అయ్యేవని అలాంటి హిందూ సాంప్రదాయ ఉత్సవాలు బుదవారం శ్రీరామ రథం రాకమందే దసరా ఉత్సవాలు నిర్వహించాలని ప్రయత్నం చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ సంథర్బంగా ఆయన మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలను అదికార బలంతో దుర్వినియోగం చేస్తే భారతీయ జనత పార్టీ, హిందూ బందువులు చూస్తూ ఊరుకోరని అన్నారు. ప్రజల అభిప్రాయంతో సంభందం లేకుండా సాంప్రదాయాలను పక్కన పెట్టి శ్రీరామ రథం రాకుండానే రావణ వధను నిర్వహంచాలను కోవడం హేయమైన చర్య అని అన్నారు. శ్రీరామ రధాన్ని రాకుండా పోలీసులతో ఆపించడం అదికార దుర్వినియోగమని డెబ్బై ఏళ్లుగా వి.ఐ.పి దారినుండి వచ్చే శ్రీరామ రధాన్ని ఈ సంవత్సరం మాత్రం దొడ్డిదారిగుండా వెల్లాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం మూర్కత్వమని, ఇన్నేల్లుగా పార్టీలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అలాంటిది టిఆర్ఎస్ పాలనలోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం దురదృష్ట కరమని అన్నారు. మున్సిపల్ కార్పోరేషన్ ఆద్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో తూర్పు ఎమ్మెల్యే గుత్తాదిపత్యం మంచి పద్దతి కాదని దసరా అంటేనే చెడుపై మంచి గెలుపని ఇలాంటి నియంత పాలన చేసిన యోదాను యోదులు కాలగర్బంలో కలిసి పోయారని గుర్తుచేశారు. దసరా ఉత్సవాలు నిర్వహించడంలో నగర మేయర్, ఎమ్మెల్యే నరేందర్ చెప్పుకోవడం హాస్యాస్పదం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోగికార్ అనిల్, శ్రీరాముల మణి, గోనె రాజయ్య, చేతన్, ధీరజ్, రాకేష్, మహేష్, కోదాటి చక్రధర్, అప్పాల కార్తీక్, కోదాటి దత్తు, చిప్ప వంశీ, శివపాల శ్రీనివాస్, పగిడిపాల ప్రశాంత్, గడ్డం మహేష్, ఊట్ల రత్న, పెండ మనోజ్, గొల్లపల్లి శివ, గుగులోతు బాలాజి, బత్తిని నందు, వడ్నాల సురేష్, కాటి శివ, చింతనూరి బాలు, ఉప్పల అవినాష్, భిందూబంధువులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# డీసీసీబీలు సమాచారం ఇవ్వాల్సిందే

**- పథకాలు, లబ్ధిదారులు, సిబ్బంది వివరాలపై అభ్యంతరం లేదు**

**- తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ఆదేశాలు**

*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

సమాచార హక్కు చట్టం పరిధిలోకి రామంటూ తప్పించుకోజూసిన కో ఆపరేటీవ్ బ్యాంకులకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ షాకిచ్చింది. వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు సహకార సంఘం సిబ్బంది, చైర్మన్, డైరెక్టర్ల వివరాలు అన్ని ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వివరాలు కాబట్టి సమచర హక్కు చట్టం కింద వివరాలు అడిగితే ఇవ్వాల్సిందేనని సమాచార కమీషనర్ మహ్మద్ అమీర్ ఆదేశాలు జారీ చేశారు. భద్రాద్రి జిల్లాకు చెందిన అంతర్జాతీయ మానవహక్కులు, నేర నిరోధక సభ్యుడు గంగాధర కిషోర్ కుమార్ ఖమ్మం జిల్లా డీసీసీబీకి 2019లో ములకలపల్లి, టేకులపల్లి మండలాల పరిధిలో సహకార సంఘం నుంచి వివరాలు కావాలని సమాచార హక్కు చట్టం



కిందధరఖాస్తు చేశాడు. అయితే ఖమ్మం జిల్లా డీసీసీబీలోని పౌర సమాచార అధికారి అడిగిన సమాచారం ఇవ్వడానికి నిరాకరించారు. సమాచార హక్కు చట్టం పరిధిలోకి డీసీసీబీలు రావంటూ సమాధానం ఇచ్చారు. ధరఖాస్తు దారుడు మొదటి అప్పీలు చేసినా మొదటి అప్పిలేట్ అధికారి కూడా పౌర సమాచార అధికారిని సమర్థించారు. అయితే ధరఖాస్తు దారుడు తెలంగాణ రాష్రన టసమాచార కమీషన్‌ను ఆశ్రయించాడు. సహకార సంఘంలో ప్రభుత్వ పథకాల ద్వారా గేదెలు, ట్రాక్టర్లతో పాటు అనేక రకాలుగా లబ్దిపొందడంతో పాటు పంట రుణాలు, వారి మాఫీలు కూడా ప్రభుత్వ ప్రమేయంతో జరుగుతున్నాయని, రైతులకు ఇచ్చే పంట రుణాలకు సంబంధించిన భూముల వివరాలు అన్ని రెవెన్యూశాఖ వారిచే ధృవీకరించబడి ఉననందునే సదరు డీసీసీబీలు తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయని కమీషన్ ముందు వివరించాడు. అంతేకాకుండా సహకార సంఘాలు ప్రత్యక్షంగా ప్రజలతో ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నందున ఇలాంటి కార్యాలయాల్లోని శాశ్వత, తాత్కాలిక సిబ్బంది, చైర్మన్, డైరెక్టర్ల వివరాలు దాచిపెట్టడంలో అర్థం లేదని, అసలు ధరఖాస్తులో అడిగిన సమాచారం ఏది గోప్యత ప్రమాణాల పరిధజలోకి రాలేదని, ఈ కారణంగానే కోరిన సమాచారం ఉచితంగా ఇప్పించాలని కమీషన్‌కు వివరించారు.




## ఏరియాలో అథ్లెటిక్స్, త్రోబాల్ పోటీలు ప్రారంభం

*కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*



డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంటల్ అథ్లెటిక్స్, త్రోబాల్ పోటీలు ప్రారంభించారు. రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో జరిగిన పోటీలను డీజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు ప్రారంభించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, ఏరియాకు రీజినల్ స్థాయి, కంపెనీ స్థాయిలో అధిక సంఖ్యలో బహుమతులు గెలిచి కొత్తగూడెం ఏఇరయా ప్రతిభ చూపాలని కోరారు. అజయ్, రాజశేఖం రావు, మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, సాగర్, వినయ్, అశోక్‌లు పాల్గొన్నారు.

## బాధిత బాలిక ఆపరేషన్‌కు రూ.4లక్షలు ఎల్‌వోసీ అందజేత

*ములకలపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పాత గుండాలపాడు గ్రామానికి చెందిన మానస అనే బాధిత బాలికను అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హైదరాబాద్‌లో శుక్రవారం పరామర్శించారు. ఇటీవల మండల పర్యటనలో గుండాలపాడు గ్రామంలో బాలిక తండ్రి ఆమె సమస్యను ఎమ్మెల్యేకు వివరించగా స్పందించిన ఆయన తక్షణమే దారి ఖర్చుల నిమిత్తం రూ.25వేలు అందించారు. అనంతరం హైదరాబాద్‌లోని ఏషియన్ వ్యాస్కులర్ ఆసుపత్రికి ఆ బాలికను తరలించగా తాజాగా ఆమెను ఎమ్మెల్యే పరామర్శించి వైద్యులకు మెరుగైన శస్త్రచికిత్స చేయాలని సూచించారు. ఆ బాలికకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.4లక్షల ఎల్‌వోసిని కుటుంబసభ్యులకు అందజేశారు. దీంతో తల్లిదండ్రులు,స్థానికులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

## జాతీయ మైనార్టీ సభ్యురాలిని కలిసిన నాయకలు

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

జాతీయ మైనార్టీ సభ్యురాలు సయ్యద్ షహజాది బేగంను టీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఏఎస్‌జే కమిటీ అధ్యక్షుడు ఎండీ రజాక్ మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని ముస్లీం నాయకులు, ముస్లీం మతపెద్దలతో కలిసి జిల్లాలోని ముస్లీంల సమస్యలను పరిష్కరించాలని వారి సంక్షేమం కోసం పాటుపడాలని రెప్రసంటేషన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో షాదీఖానా చైర్మన్ అన్వర్, గౌస్, మజీద్, ఆరీఫ్‌కాన్, జానీ, ఖయ్యూం, శమీ, అమీర్‌ఖాద్రీ, ముస్లీం మతపెద్దలు పాల్గొన్నారు.



## కేంద్ర పెట్రోలియం స్టాండింగ్ కమిటీ సభ్యులుగా వద్దిరాజు

*కొత్తగూడెం, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*



కేంద్ర పెట్రోలియం సహజవాయుడు, నిక్షేపాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎంపీ రవిచంద్రను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**- జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యులు షహజాదీబేగం**

*కొత్తగూడెం, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

జాతీయ మైనార్టీ కమీషనర్ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యులు షహజాదీబేగం అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైనార్టీ, బ్యాంకు, పాలిటెక్నిక్, మహిళా శిశు సంక్షేమం, విద్యాశాఖ, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, రెవెన్యూ శాఖల అధికారులతో మైనార్టీల సంక్షేమానికి మైనార్టీ, ఇతర శాఖల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమపథకాల అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రధానమంత్రి 15 సూత్రాల పథకాలు అమలుకు జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేయాలని, కమిటీ ఏర్పాటు తరువాత పథకాలు అమలుపై నెలవారి సమీక్షలు నిర్వహించి ప్రగతి నివేదికలు అందించాలన్నారు. ప్రతీ మండలంలో మైనార్టీ జనాభా, మైనార్టీ విద్యార్థుల సంఖ్య,




షాదీముబారక్ ద్వారా ఆర్థిక సాయం మంజూరు చేసిన లబ్ధిదారుల జాబితా తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉండాలని అన్నారు. షాదీముబారక్ ద్వారా ఆర్థిక సాయం అందించిన లబ్ధిదారుల వివరాలతో పాటు మైనార్టీలకు మంజూరు చేసిన ముద్ర, వ్యవసాయ తదితర రుణాలకు సంబంధించిన జాబితాను అందజేయాలని ఆదేశించారు. సమావేశానికి గైర్హాజరైన వక్ఫ్‌బోర్డు సెక్రటరీకి షోకాజ్ నోటీసు జారీ చేసి వివరణ పంపాలని మైనార్టీ అధికారిని ఆదేశించారు. మసీదులకు, చర్చీలకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు రిజిస్ట్రేషన్లు చేయాలని మైనార్టీ అధికారికి సూచించారు. ప్యూన్‌బస్తీలో ఆక్రమణకు గురైన 3 ఎకరాలు షాదీఖానా భూ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌ను, మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. 15 రోజుల్లో సమస్య పరిష్కారం కాకుండా ఢిల్లీకి రావాల్సి ఉంటుందని, కమిషన్ దృష్టికి వస్తే తప్ప ఎందుకు సేమస్య పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ అధికారి వరలక్ష్మి, డీఈవో సోమశేఖరశర్మ, ఎల్‌డీఎం శ్రీనివాస్, ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత, మైనార్టీ నాయకులు యాకూబ్‌పాషా, రియాజ్, అన్వర్, సాధిక్, ఎంఎ ఖురేషి, ఆరీఫ్‌ఖాన్, గెర్షోమ్‌లు పాల్గొన్నారు.

## పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల

*పాల్వంచ, అక్టోబర్ 7 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలం జగన్నాథపురం శ్రీజగదాంబ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం బోధ కార్తీక్‌రెడ్డి, దివ్య దంపతుల పుత్రులు పూర్విక్‌రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. అదే విధంగా పాత పాల్వంచ నాయి బ్రాహ్మణ సంఘానికి చెందిన సోముల పల్లి చుక్కమ్మ (85) అనారోగ్యంతో మరణించడంతో ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కందుకూరి రాము, గంధం నరసింహారావు, ధూళిపాల కుమారస్వామి, గోపాలకృష్ణ, వెంకటరెడ్డి, యలమద్ది రవి, కటారు చంద్రశేఖర్, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, బొందిలి రాంబాబు, మండల సత్యనారాయణ, సోములపల్లి పుల్లయ్య, సత్యనారాయణ, నాగేంద్రం, బొమ్మకంటి వెంకన్నలు పాల్గొన్నారు.



# పరిపాలనా సౌలభ్యం కోసం భవనాల మంజూరు

-ఒకే ప్రాంగణంలో తహశీల్దార్,పోలీస్‌స్టేషన్
-సువిశాలమైన రెండెకరాల స్థలం కేటాయింపు
-ఫలించిన మంత్రి పువ్వాడ చొరవ
-ఈనెల 10న శంకుస్థాపన ముహుర్తం



**రఘునాథపాలెం అక్టోబర్ 7 ప్రభాతవార్త:** పరిపాలన సౌలభ్యం కోసం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండాలనే లక్ష్యంతో పక్కా భవనాల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మాండలిక వ్యవస్థలో భాగంగా పూర్వ ఖమ్మం అర్బన్ పరిధిలోని కొత్తగా రఘునాథపాలెం మండలం ఏర్పడిన విషయం తెలిసిందే. గత రెండేండ్ల క్రితం ఖమ్మంలోని రోటరీనగర్‌లో ఉన్నటువంటి ఈ మండల ప్రజాపరిషత్ కార్యాలయం రఘునాథపాలెం ప్రధాన రహదారి పక్కన భవనాన్ని నిర్మించి గతంలో పూర్తిచేసి ఆనాటి రాష్ట్ర ఐటి, మున్సిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణానికి పరిమితమైన ఈ కార్యాలయం తరలింపు అనంతరం మిగిలిన కార్యాలయాలకు ప్రభుత్వ భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఖమ్మం నుండి ఇల్లందు వైపు వెళ్లే మార్గంలో ప్రధాన రహదారి పక్కన తహశీల్దార్ కార్యాలయం ప్రవేట్ భవనంలో కార్యకలాపాలు జరుగుతున్నాయి. కోయచలక వెళ్లే మార్గంలో పోలీస్‌స్టేషన్‌కు కూడా భవనం లేకపోవడంతో అద్దె ప్రాతిపదికన నడుస్తుంది. ఒకే ప్రాంగణంలో అన్ని కార్యాలయాలు ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో తాజాగా మూడు శాఖలకు సంబంధించిన కార్యాలయాలకు ముహూర్తం పడనుంది. ప్రస్తుతం మండల పరిషత్ కార్యాలయం భవనం పక్కనే ఖాళీగా ఉన్న సువిశాలమైన రెండెకరాల ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేసి వీటి నిర్మాణానికి కేటాయించారు. ఈ స్థలంలో నూతన పోలీస్ స్టేషన్ భవనం, నూతన తహశీల్దార్ కార్యాలయ భవనం నిర్మించనున్నారు. ఖమ్మం గ్రామీణ రూరల్ అసిస్టెంట్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ భవనం కూడా అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. దీనిని కూడా రఘునాథపాలెంలో నిర్మించటానికి నిర్ణయం తీసుకున్నారు.త్వరలో ఆ ప్రాంతంలో మరో రెండు ఎకరాల స్థలంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ కార్యాలయానికి సైతం స్థలాన్ని కేటాయించనున్నట్లు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిసుతున్న రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఈనెల 10న శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు ఆ భవనాలకు అవసరమగు స్థలాలను పరిశీలించి ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రి ప్రత్యేక చొరతో మండల స్వరూపం ఒక్కొక్కటిగా రూపుదిద్దుకుంటుంది. మండల స్థాయిలో అన్ని కార్యాలయాలు ప్రజలకు చేరువలో ఉండాలనే సంకల్పంతో మంత్రి తీసుకున్న చొరవ ఫలించబోతుంది. శుక్రవారం ఈ భవనాల నిర్మాణానికి అవసరమగు స్థలాలను మంత్రి ఆదేశాల మేరకు స్వయంగా పరిశీలించి ఎంపిక చేశారు. మంత్రి వ్యక్తిగత సహాయకులు చిరుమామిళ్ళ రవికిరణ్, తహశీల్దార్ గరిడి నరసింహారావు, ఎస్ఐ మాచినేని రవి, పిఆర్ఏఈ కొత్తపల్లి ఆదిత్యరాజ్, మార్కెట్ వైస్ చైర్మన్ కొంటెముక్కుల వెంకటేశ్వర్లు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మాదంశెట్టి హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు వీరునాయక్, నాయకులు పిన్ని కోటేశ్వరరావు, కుర్రా భాస్కర్‌రావు,గుడిపూడి రామారావు,మందడపు సుధాకర్, మద్దినేని వెంకటరమణ, మందడపు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.




## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన

**ఖమ్మం అక్టోబర్ 7 ప్రభాతవార్త:** టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు శువ్రరం పొంగులేటి కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఖమ్మం జల్లాలోని సత్తుపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట మండలాలను సందర్శిస్తారన్నారు. సత్తుపల్లిలోని బేతుపల్లి, దమ్మపేటలోని మందలపల్లి, మారప్పగూడెం, పాత చీపురుగూడెం, కొత్తూరు, బంజర, కారంవారిగుంపు, లింగాలపల్లి,గండుగలపల్లి, బాలరాజుగూడెం,దిబ్బగూడెం, జగ్గారం, బూర్గుంపు, టీఎంగుంపు, చెన్నువారిగూడెం, కొడిశలగూడెం, అంకంపాలెం, ఎర్రగుంపు,సుధాపల్లి, పట్వారిగూడెం తదితర గ్రామాల్లో పర్యటిస్తారన్నారు. పర్యటనలో భాగంగా పలు ప్రైవేట్ కార్యక్రమాకు హాజరుకావడంతో పాటు పలు బాధిత కుటుంబాలను ఓదారుస్తారన్నారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్‌రెడ్డి కోరారు.



## జాతీయ మైనార్టీ సభ్యురాలికి వినతి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 7 – ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన జాతీయ మైనార్టీ సభ్యురాలు సయ్యద్ షహజాదిబేగంను టీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఏఎస్‌జే కమిటీ అధ్యక్షుడు ఎంఏ రజాక్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. నియోజకవర్గంలోని ముస్లీం నాయకులు, ముస్లీం మత పెద్దలతో కలిసి జిల్లాలోని ముస్లీంల సమస్యలను పరిష్కరించాలని సంక్షేమం కోసం పాటుపడాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూఘర్, షాదీఖానా చైర్మన్ అన్వర్, ఏఎస్‌జే కమిటీ సభ్యులు గౌస్, మజీద్, నాయకులు ఆరిఫ్‌ఖాన్, జానీ, ఖయ్యూం, షమీ, అమీర్‌ఖాద్రీ, ముస్లీం మతపెద్దలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ విగ్రహం కూల్చివేత

పిరికిపందాల్లారా ఖబడ్దార్
-కూసుమంచిలో సంఘటన
-వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల హెచ్చరిక

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలంలో శుక్రవారం దివంగత ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని కూల్చివేశారని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. వైస్ విగ్రహాలను కూల్చిన సమాచారం తెలుసుకున్న ఆమె ఈ ప్రకటన విడుదల చేశారు. పిరికిపందాల్లారా ఖబడ్దార్ అంటూ హెచ్చరిక చేస్తూ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల్లో ముఖం చెల్లక ప్రజలు చీదరించుకుంటున్నారని విమర్శించారు. ప్రజాభిమానం కలిగిన నాయకుడి విగ్రహాన్ని అసహనంతో కూల్చుతారా అంటూ నిలదీశారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీకి వస్తున్న ఆధరణను చూసి తట్టుకోలేక విగ్రహాలను కూల్చడం అవివేకమన్నారు. తమ పార్టీ తరుపున ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేని దౌర్భాగ్యులు అంటూ మండిపడ్డారు. దమ్ములేని దద్దమ్మల్లారా విగ్రహాలను కూల్చినంత మాత్రాన జనం గుండెల్లో కొలువైన వైఎస్ఆర్ స్థానాన్ని ఎవరూ కూల్చలేరని ఆమె స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో వైఎస్ విగ్రహాన్ని కూల్చిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ చర్యలకు పాల్పడినవారు ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రశ్నేలేదని షర్మిల హెచ్చరించారు.

## పివోడబ్ల్యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ప్రభాతవార్త ఖమ్మం అక్టోబర్ 7:**



ప్రగతిశీల మహిళా సంఘం ఏడవ రాష్ట్ర మహాసభలు నారాయణపేటలో అక్టోబర్ 8,9 తేదీలలో జరుగుతున్నాయని, అక్టోబర్ 8న భారీ మహిళా ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభలో సామాజిక విశ్లేషకురాలు దేవి,పివోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు కె.రమ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, ఆహ్వాన సంఘం అధ్యక్షులు పి. నారయణమ్మ, టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, సిపిఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ తదితరులు ప్రసంగిస్తారని ఖమ్మంలో జరిగిన సమావేశంలో పివోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు జి. లలిత, జిల్లా ఉపాధ్యక్షులు ఆవుల మంగతాయిలు తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత బేటీ పడావో బేటీ బచావో అనే నినాదం మిగిలిపోయిందని, మహిళలకు రక్షణ కరువైందన్నారు.ఈ కార్యకమ్రంలోసహాయ కార్యదర్శి ఝాన్సీ, జిల్లా నాయకులు చైతన్య షాను తదితరులు పాల్గొన్నారు.

## రేపు వాల్మీకి జయంతోత్సవ వేడుకలు

-అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్

**ఖమ్మం అక్టోబర్ 7 ప్రభాతవార్త:** మహర్షి శ్రీ వాల్మీకి జయంతోత్సవ వేడుకలు రేపు ఉదయం 10 గంటలకు ఖమ్మం కలెక్టరేట్‌లోని ప్రజ్ఞ మీటింగ్ హాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బిసి కులస్థులు, బిసి సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని మహర్షి శ్రీ వాల్మీకి చిత్రపటానికి పుష్ప లంకరణ వేడుక జరుగుతుందని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

## రైతు ఉత్పత్తి దారులకు అవగాహన కార్యక్రమం

**దమ్మపేట, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్లారం రైతువేదికలో రైతు ఉత్పత్తి దారుల సంఘ సభ్యులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మవారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతులు భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా టన్ను పామాయిల్ ధరల హెచ్చు తగ్గులు, ధరల స్థిరీకరణ, పామాయిల్ కర్మాగారాల వద్ద మౌలిక సదుపాయాలు, అశ్వారావుపేట, దమ్మపేట పామాయిల్ కర్మాగారాల సామర్థ్యం పెంపు తదితర అంశాలపై చర్చించారు. పామాయిల్ గెలల ధర





టన్ను రూ.23వేల నుండి రూ.13వేలకు చేరుకోవడం భవిష్యత్‌లో ఇంకా తగ్గుతాయని వస్తున్న వార్తలపై భవిష్యత్‌లో సమిష్టిగా తీసుకోవాల్సిన అంశాలపై రైతు నాయకులు మాట్లాడారు. ఈ నేపథ్యంలో రైతు ఉత్పత్తి దారుల సంఘాన్ని రాష్ట్ర కమిటి సభ్యులు ఆలపాటి రామచంద్రప్రసాద్, అంకత మహేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, దొడ్డాకుల రాజేశ్వరావు, దారా యుగంధర్, యర్ర వంసతరావు, ఇస్లావత్ శ్రీనివాసరావు, చిన్నంశెట్టి యుగందర్ తదితరులు పాల్గొన్నారు.

## 10న పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన

-జిల్లా సిపిఐ సభ్యులు మల్లేష్

**రఘునాథపాలెం అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



జిల్లా సిపిఐ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం అర్బన్ పరిధిలోని కొత్తగూడెం శాఖ సమావేశంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు పగడాల మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ నెల 10వ తేదీన రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్నట్లు సమావేశంలో తీర్మానించినట్లు పేర్కొన్నారు. సిఐ సిపిఐ నాయకుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా పెద్ద ఎత్తున నిర్వహించే ఆందోళనలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మల్లేష్ కోరారు. నాయకులను బయపెట్టే విధంగా అనుకరిస్తున్న సిఐ పద్ధతిని విడనాడాలని పార్టీని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించటాన్ని సమావేశం ఖండించింది. అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్న సిఐని తక్షణమే బదిలీ చేయాలని కోరుతూ ఈ ఆందోళన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, రావుల హనుమంతు, షేక్ మీరా, పగడాల అనంతరాములు, ప్రతానపు రామనాథం, కాంపాటి తిరపతయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు, కర్రె హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత చట్టాలపై అవగాహన అవసరం : సీనియర్ సివిల్ జడ్జి



**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:**
రాజ్యాంగలోని న్యాయ వ్యవస్థ మహిళలక కలిపించే చట్టాలు,హక్కులు తెలుసుకోవాల్సి అవసరం ఉందని,వీటిపై ప్రతి మహిళకు అవవగాహన అవసరమని ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావిద్ షాష అన్నారు.శుక్రవారం 24 ఏరియాలోని వైసీఓఏ క్లబ్‌లో జాతీయ న్యాయసేవాధికార సంస్థ - మహిళా కమీషన్ అధ్వర్యంలో సంయుక్తంగ నిర్వహించిన మహిళా సాధికారత చట్టాల అవగాహన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు.దేశంలోని మహిళలకు ఉచితంగ న్యాయ సేవ అందించనున్నట్లు తెలిపారు.మన దేశం సంస్కృతిలో మహిళలకు గొప్ప స్థానాన్ని కలిపించిదన్నారు.మహిళలకు వారికి రాజ్యంగ కలిపించే చట్టాలపై అవగాహన కలిపిస్తే వారు ప్రతి గడపకు తీసుకోని వెళతారన్నారు.గర్భంలో ఉన్న శిశువు ఆడ,మగ అని తెలుసుకోవటం సైతం నేరమే అన్నారు.ఇలా నిరా ్ధరించిన,నిర్థారించేందకు సహకరించిన స్కానింగ్ సెంటర్స్‌లపై కేసు నమోదు చేస్తామన్నారు.వీరికి మూడేళ్ళు జైలు,వైద్యులకు ఐదేళ్ళు శిక్ష సైతం విధిస్తామన్నారు.రెండోవసారి ఇదే నేరానికి పాల్పడితే వారి సెంటర్ రద్దు చేయటం జరుగుతుందన్నారు.ఇక బాల్యవివాహాలు ప్రోత్సహించ వద్దన్నారు. ఇదిఇలా ఉండగ భవన నిర్మాణ రంగ సంస్థల్లో పనిచేసే కార్మికులకు అ సంక్షేమ బోర్డు కలిపించే ఇన్స్యూర్సె న్ సౌకర్యలను సైతం వివరించారు. వీటన్నింటిని కింది స్థాయి వరకు తీసుకోని వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ ఆసోసియోషన్ అధ్యక్షుడు మహేశ్వర్‌రావు, సీనియర్ నాయ్యవాదులు,టీ ప్రభాకర్, బాలకృష్ణ,ఐకేసీ ఏపీఎం దుర్గరావు,సీసీలు సంపత్,స్వర్ణలత,అంగన్‌వాడీ టీచర్లు,మెప్మా సిబ్బంది యశోదా తదితరలు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల పరిరక్షణకు కదలిరండి : ఎంపిపి సత్యం

## 14న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి



*గుండాల, అక్టోబరు 7 ప్రభాతవార్త :*
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అటవీ సంరక్షణ నియామకాలను రద్దు చేయాలని ఆదివాసీల పరిరక్షణకై అందరూ కదిలిరావాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఎంపిపి ముక్తి సత్యం అన్నారు. ముత్తాపురం గ్రామంలో శుక్రవారం బహిరంగసభ వాల్‌పోష్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి ముక్తి సత్యం మాట్లాడుతూ ఈ నెల 14 మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు పార్టీల కతీతంగా పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మతోన్మాద బిజేపీ, ఆర్ఎస్ఎస్ తీసుకొచ్చిన అటవీసంరక్షణ నియామకాలను తక్షణమే రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆ చట్టం అమలైతే సుమారు 40 కోట్ల మంది ఆదివాసీలు ఇతర పేదలు అడవులను నుండి గెంటివేయబడతారని, ఎన్నో పోరాటాలతో సాధించుకున్న 5, 6, షెడ్యూల్ 1-70 యాక్ట్, పెసా చట్టం, అటవీహక్కుల చట్టాలు నారుగారిపోతాయని ఆవేదన వ్యక్తం చేసారు. అంతే కాకుండా ఏజెన్సీలో ఉన్న ఖనిజ సంపదను కార్పోరేట్, పెట్టుబడిదారీ వ్యవస్తలకు భూములు ధారాదత్తం చేసే కుట్రలు పన్నుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కొని ఆదివాసీలను అడవుల నుండి వెళ్ళగొట్టే కుట్రలకు వ్యతిరేకంగా అందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పోడుసాగుదారులకు పట్టాలు అందజేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి ఈ నెల 14న మండల కేంద్రంలో జరుగు భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రామక్క, జర్పుల కిషన్, పూనెం రంగన్న, గడ్డం లాలయ్య, వై వెంకన్న, సర్పంచ్ సీతారాములు, ఎనగంటి లాజర్, పూనెం నర్సన్న, తాటి రమేశ్, కల్తి నర్సింహారావు, మాలోత్ రామ్‌దాస్, అటికం రమేశ్, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ పండుగకు హాజరైన బీఎస్పీ నేతలు



*కామేపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం సాతానిగూడెం ఆర్సీఎం చర్చిలో శుక్రవారం అత్యంత భక్తి శ్రద్దలతో సాంప్రదాయ బద్దంగా విచారణ గురువుల సారధ్యంలో క్రైస్తవ సోదరులు నిర్వహించిన పరిశుద్ధ జపమాల మాత పండుగకు నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు బాదవత్ ప్రతాప్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎల్.కాంతారావు, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు చిలుముల శ్రీనివాస్‌రావు,మండల ప్రధాన కార్యదర్శి మానుకొండ ఆనందరావు తదితరులు హాజరైయ్యారు. మేరీమాతను దర్శించుకొని క్రైస్తవ సోదరులకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

## పద్మ కుటుంబానికి న్యాయం చేయాలి

*మరిపెడ, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*
నాగవెల్లి పద్మ కుటుంబానికి న్యాయం చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎడ్చర్ల గ్రామంలోని నాగవెల్లి పద్మ కుటుంబాన్ని కెవిపిఎస్ నాయకులు, ఐద్వా సంఘం నాయకులు సందర్శించారు. సద్దుల బతుకమ్మ రోజున పద్మకు బహుమతులు ఇవ్వమని అడిగినందుకు స్థానికులు బిసి మహిళ (మంగళి కులం) అని చూడకుండా చెప్పులతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడడం, హేళన చేయడం సరికాదన్నారు.

## డోర్నకల్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తాం

**- వస్రాంతండాలో భారీ చేరికలు**



*కురవి, అక్టోబర్ 07, ప్రభాతవార్త:*
డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటను కాపాడుకుంటూ పూర్వ వైభవం తీసుకువస్తామని టిపిసిసి సభ్యులు మాలోత్ నెహ్రూనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాళ్ల సంకీస గ్రామ శివారు వస్రాం తండలో అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు సుమారు 20 కుటుంబాలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు అనేకమంది నాయకులు, కార్యకర్తలు మొగ్గుచూపుతున్నారని, త్వరలో మరిన్ని చేరికలు చేరే అవకాశముందన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని ప్రతి కుటుంబానికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వద్దుల మహేందర్ రెడ్డి, శ్యామల శ్రీనివాస్, కర్ణావత్ గాంధీ, ఆంగోతు బాలక్రిష్ణ, శ్రీనివాస్, వెంకన్న, గుగులోతు నవీన్, తదితరులు పాల్గొన్నారు.




## అనారోగ్యంతో గురువమ్మ మృతి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
మండలంలోని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జారే మల్లేష్ మాతృమూర్తి జారే గురువమ్మ (60) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందడంతో మండల టీఆర్ఎస్ నాయకులు భౌతికాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి కుటుంబసభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో టీఆర్ఎస్ మండల అద్యక్షుడు వరప్రసాద్, ఉపాద్యాక్షులు చీమల సత్యనారాయణ, నాయకులు బర్మావత్ శివకృష్ణ, కొండబత్తుల శ్యాం, కాలే ప్రసాద్, సుదీప్,నాగేష్, దన్ను ఉన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయండి



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
ఈ నెల 14న గుండాలలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. శుక్రవారంఇక్కడ బహిరంగ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. మతోన్మాద బిజేపి, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాలు తీసుకువచ్చిన ఆటవిసంరక్షణ నియమాలు2022ను వ్యతిరేకిస్తూ గుండాల మండలంలో అఖిల భారతరైతు కూలీ సంఘం ఏఐకెఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని జయప్రదం చేయాలని పిలపు నిచ్చారు. కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం నాయకులు ఎట్టి నరసింహారావు, సజ్జ, సక్కు, అమ్ములు, సక్రి, సోని పాల్గొన్నారు.

## నిర్వహణ నిర్లక్ష్యం పై క్రీడాకారుల అసహనం



**ఇల్లందురూరలల్,,ప్రభాతవార్త:**
క్రీడలు అడేందుకు క్రీడాకారును పిలిచిన నిర్వహకులు వారు అడేందుకు అసవరమై క్రీడామైదానాన్ని మాత్రం సిద్ధం చేయలేదు.గ్రౌండ్‌లో ఎక్కడ చూసిన పెద్దపెద్ద గుంటలు,గ్రౌండ్ నిండా గడ్డి పెరిగి ఉండటాన్న చూసిన క్రీడాకారులు అసహన వ్యక్తం చేశారు.గంటల తరబడి నీరిక్షించి అ గడ్డిలోనే కాసేపు ప్రాక్టీసు చేసి అక్కడి నుంచి వెళ్ళిపోయా ్యరు.ఈ గ్రౌండ్‌లోనే 100 మీటర్సతో పాటు ఇతర ఈవేంట్స్, వాలీబాల్ వంటి క్రీడలను నిర్వహించాలి స ఉంటుంది.ఇంత తెలిసి నిర్వహకులు క్రీడామైదానాన్ని సిద్ధం చేయకుపోవటం పై క్రిడాకారులు అగ్రహం వ్యక్తం చేస్తునా ్నరు. నిర్వహకుల మధ్య అధిపత్యపోరే ఇందకు కారణమని క్రీడాకారులు ఆరోపిస్తున్నారు.కో అర్డినేర్,జనరల్ కెప్టెట్ ఎంపిక విషయంలో అంతర్గత విబేధాలు ఉన్నట్లు తెలుస్తుంది. క్రీడకారులు ప్రశాంత వాతరణంలో జరపాల్సి,జరగాల్సి ఉంది.అ దిశగ సింగరేణి యజమాన్యం చొరవ తీసుకోవాల్సి న అవసరం ఉంది.

## దొడ్డా కృష్ణయ్య సేవలు చిరస్మరణీయం

*తల్లాడ, అక్టోబర్ 7, ప్రభాతవార్త*




29 ఏళ్ల క్రితం ప్రత్యర్థుల దాడిలో హత్యకు గురైన దొడ్డా కృష్ణయ్య సేవలను స మ్మరిస్తూ వర్ధంతిసభలు ఏర్పాటుచేసుకోవడం చూస్తుంటే దొడ్డా కృష్ణయ్యపై గ్రామ ప్రజలకు ఎంత అభిమానం ఉందో అర్ధమౌతుందని డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు కొనియాడారు. మండల పరిదిలోని అన్నారుగూడెంలో తోట శ్రీను అధ్యక్షతన జరిగిన వర్దంతి సభలో పలువురు మాట్లాడుతూ ఆనాడు గ్రామాభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న దొడ్డా కృష్ణయ్య మనుగడ కొనసాగుతుందని ఆయన బవిష్యత్‌లో ఉంటే



తమకు భవిష్యత్ ఉండదనే కుట్రబుద్ధితో దారుణంగా హత్యచేసారని గుర్తుచేసారు. దొడ్డా కుటుంబంలో కృష్ణయ్య తండ్రి మూడు పర్యాయాలు సర్పంచ్‌గా, వారి కోడళ్లు సర్ప ంచ్‌లుగా, ఆయన తనయుడు ప్రస్తుతం ఎంపిపిగా పనిచేస్తున్నారని గ్రామాబివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగసా ్వమి కావాలి తప్ప హత్య రాజకీయాలు ప్రోత్సహించవద్దని గుర్తుచేసారు. కార్యక్రమానికి ముందు ప్రధానరోడ్డు నుండి సెంటర్ వరకు బాణాసంచా కాలుస్తూ ర్యాలీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీను, జడ్పిటిసిలు దిరిశాల ప్రమీల, కట్టా అజయ్‌బాబు, మండల అద్యక్షులు రెడ్డం వీరమోహనరెడ్డి, దిరిశాల దాసురావు, జివిఆర్, ఓబుల సీతారామిరెడ్డి, శీలం శివపార్వతి,మారెళ్ల దేవేందర్, దొడ్డా చిన్నశ్రీను, కోసూరి వెంకట నరసింహారావు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్‌లో చేరిక**

ఈ సందర్బంగా 20 కుటుంబాల వారు డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, పార్టీ అధ్యక్షులు రెడ్డ ం వీరమోహనరెడ్డి సమక్షంలో గులాబి జెండాతో పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కోవెల కృష్ణయ్య, ముచ్చింతల నరసింహారావు పాల్గొన్నారు.



## పామాయిల్ రాష్ట్ర కమిటీ డైరెక్టర్‌లుగా కోటగిరి, కాసానిలు నియామకం

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:*

పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర కమిటీ డైరెక్టర్‌లుగా స్థానిక రైతులు కోటగిరి సీతారామస్వామి, కాసాని చంద్రమోహన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన పామాయిల్ రైతు సంఘ సమావేశంలో



వారి ఇద్దరిని రాష్ట్ర అసోసియేషన్ డైరెక్టర్‌లుగా ఎన్నుకోగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శీమకుర్తి వెంకటేశ్వరావు, సుంకవల్లి వీరభద్రం, జూపల్లి రమేష్, మహిపాల్, రమణారావు, చిట్లూరి ఫణీంద్ర, కేదర్‌నాద్ పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు



*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 07 ప్రభాతవార్త:*

మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరులూ మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన సంఘటన శుక్రవారం అశ్వారావుపేట పట్టణ సమీప పేరాయిగూడెం పంచాయతీలో చోటు చేసుకుంది. పేరాయిగూడెం పంచాయతీలోని ప్రజలకు మంచినీళ్ళు రాక పోవడంతో గత వారం రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపధ్యంలో తమ సమస్య పరిష్కరించాలని కోరుతూ అశ్వారావుపేట- ఖమ్మం ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టారు. దీంతో వాహనాలు ఇరువైపులా నిలిచిపోయాయి. పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి ఆందోళన విరమింపచేపించారు.

## రాగి తీగ చోరీకి పాల్పడుతున్న వ్యక్తుల అరెస్ట్



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:*

ట్రాన్స్‌ఫార్మర్‌లు పగులగొట్టి రాగి తీగలను దొంగిలిస్తూ వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను స్థానిక పోలీస్‌లు అరెస్టు చేశారు. ఈ మేరకు పట్టుబడిన నిందితులు, వారి వద్ద స్వాధీనం చేసుకున్న రాగి తీగను సిఐ బాలకృష్ణ మీడియా ముందు హాజరు పర్చి వివరాలు తెలియజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ఎస్ఐ చల్లా అరుణ జంగారెడ్డిగూడెం రోడ్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్రవాహనంపై ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా వెళ్తుండగా వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. వారివద్ద రాగి తీగ ఉండటంతో విచారించగా వారు అశ్వారావుపేట, దమ్మపేట ప్రాంతాల్లో చేసిన దొంగతనాలను ఒప్పుకున్నారు. నిందితులు జీలుగుమిల్లి మండలానికి చెందిన గోపు కిరణ్, పోతురాజు అశోక్‌లను అదుపులోకి తీసుకోగా వారి వద్ద రూ.1.10లక్షల విలువ చేసే రాగితీగను స్వాధీనం చేసుకున్నారు. అల్యూమినియం షాప్ ఓనర్ కాకి మంగిరెడ్డి పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చల్లా అరుణ, కిషోర్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మిగూడెంలో అన్నదాన కార్యక్రమం



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని జమ్మిగూడెం గ్రామంలో విజయదశమి పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు ఆయన తనయుడు మెచ్చా రాము, మేనల్లుడు తాటి ప్రదీప్‌లు పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిద్దిన కొండయ్య, జగపతి, కృష్ణ, చంటి, భాగ్యరాజు, నవీన్ పాల్గొన్నారు.




## నేడు మండలంలో పొంగులేటి పర్యటన

*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 7 ప్రభాతవార్త :*



ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, టిఆర్‌యస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేడు శనివారం మండలంలో రోజంతా పర్యటించను న్నట్లు శ్రీనన్న అభిమానులు తెలిపారు. ఉదయం 9 గంటలకు సత్తుపల్లి పట్టణానికి చేరుకుంటారు. 10 గంటలకు మండలంలోని మందలపల్లి నుండి ప్రారం భమై మారప్పగూడెం, పాత చీపురుగూడెం, కొత్తూరు, కారం వారిగుంపు, లింగాలపల్లి, గండుగులపల్లి,చేరుకుంటారు. అక్కడ అశ్వారావుపేట టిఆర్‌యస్ నాయకులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొంటారు. అనంతరం 3.30 గంటల నుండి బాలరాజుగూడెం, దిబ్బగూడెం,జగ్గారం, బూరుగుగుంపు, టియస్ గుంపు,చెనువారిగూడెం, కొడిశలగూడెం, లంకపల్లి, ఎర్రగుంపు, సుధాపల్లి, పట్వారిగూడెం, మల్కారం చేరుకుంటారు. మండలంలో ప్రపధమంగా ఒక రోజంతా పర్యటించడంపై పలువురు విపక్ష నాయకులు వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు. పర్యటనలో టిఆర్‌యస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని మండల పొంగులేటి అభిమానులు కోరారు.

## ర్రాష పామాయిల్ సంఘ డైరెక్టర్లుగా నియామకం

*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 7 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర పామాయిల్ కమిటీ డైరెక్టర్లుగా మండలానికి చెందిన నలుగురు వ్యక్తులు శుక్రవారం నియామకం కాబడ్డారు. స్థానిక మల్లారం రైతువేధిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పామాయిల్ రైతుల సమీక్షా సమావేశంలో పామాయిల్ రైతులు పాల్గొన్నారు. పామాయిల్ రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, వాటి నివారణ చర్యలగురించి పలువురు రైతులు చర్చించారు. రాష్ట్ర పామాయిల్ సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ డైరెక్టర్లను ఎన్నుకున్నారు. మొత్తం 17 మంది డైరెక్టర్లకు దమ్మపేట మండలానికి 4, అశ్వారావుపేట మండలానికి 4 కేటాయించారు. త్వరలో హైదరాబాద్‌లో జరగబోయే బోర్డు సమావేశంలో ఈ 17 మంది డైరెక్టర్లచేత నూతన రాష్ట్ర అధ్యక్షున్ని ఎన్నుకుంటారు. మండలానికి చెందిన రాష్ట్ర పామాయిల్ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, జిల్లా రైతు బంధు సమన్వయ సమితి సభ్యులు దారా యుగంధర్, ఉత్తమ రైతు అంకత ఉమామహేశ్వరరావు, ఎయంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుత రావు లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికపై పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి



*దమ్మపేట రూరల్ ,అక్టోబర్ 7 ప్రభాతవార్త :*

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం చింతలతండాలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడాన్ని భద్రాద్రి జిల్లా వైయస్సా ర్ టిపి అధ్యక్షుడు సోయం వీరభద్రం శుక్రవారం తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన మండలంలోని కొమ్ముగూడెం స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రా రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రి , ఎందరికో ఆరోగ్యశ్రీ , ఉన్నత విద్యలకు ఫీజురీయంబర్స్ మెంట్,ఇందిరమ్మ గృహనిర్మాణ పథకాలు వంటి బృహత్తరమైన సంక్షేమపథకాలను ప్రజలకు అందించిన మహానాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్యగా భావించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మెట్టా రామకృష్ణ, కొనకళ్ళ శ్రీనివాస్, కూరపాటటి నరేష్, బీరవల్లి ప్రసాద్, కీసరి వీరస్వామి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న జాతర



**కారేపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీ శ్రీకోటమైసమ్మ దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న జాతర ఉత్సవాలు శుక్రవారం 3వ రోజుకు చేరుకున్నాయి. గురువారం వర్షం పడినా వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. కాగా బారీ వర్షం పడినా





ప్రజలు నిరాటంకంగా జాతరకు వస్తూనే ఉన్నారు. అయితే శుక్రవారం వర్షం తగ్గుముఖం పట్టడంతో భారీ సంఖ్యలో ప్రజలు అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి భారీగా వచ్చిన యువకులు చిన్నారులు అమ్మవారిని దర్శించుకుని వినోద కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులను సంతోషపరిచే క్రమంలో డ్రాగన్ ట్రైన్, తాత్కాలిక పడవ ప్రయాణం ఇతర ఈవెంట్లు విశేషంగా అకటు ్టకుంటున్నాయి. కాగా ఆలయంలో ప్రత్యేకంగా పూజల, వాహన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ వేణుగోపాలాచార్యులు, ఫౌండరీ ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాబిరామారావులు మాట్లాడుతూ జాతర సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. వర్ ్షం ప్రభావం కొంత మేర జాతరపై పడినా అమ్మవారి



దర్శనానికి భక్తులు రావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ సిబ్బంది మూడ్ మోహన్,



పర్సా సాయికుమార్, తోటకూరి వెంకటేశ్వర్లు, ఎండోమెంటు సిబ్బంది పాల్గొన్నారు. ఈ వర్షంతో చిరువ్యాపారులకు కొంత నష్టం వాటిల్లింది. ఆలయ పరిసరాలను ఎప్పటికపుడు శుభ్రం చేస్తున్నారు.

# వైరాలో చేనేత హస్తకళా ప్రదర్శన అమ్మకాలు

**వైరా,అక్టోబర్07,ప్రభాతవార్త:**

వైరా ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో చేనేత వస్త్ర కళా ప్రదర్శన, అమ్మకాలు దీపావళి పండుగ పురస్కరించుకొని 7వ తారీఖరు నుండి 13వ తారీఖరు వరకు ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి రాత్రి 9గంటల వరకు అమ్మకాలు ఉంటాయని మేనేజర్ తెలిపారు. హస్తకళలు ప్రదర్శనను సర్కిల్ ఇన్స్‌పెక్టర్ తాటిపాముల సురేష్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు అమ్మకాలను





ప్రారంబించారు. హస్తకళ ప్రదర్శన అమ్మకాల్లో ప్రపంచ ప్రఖ్యాతిగాంంచిన బెంగాలి కాటన్ చీరలు, గుజరాత్ సారీస్, కాటన్ శారీస్ మంగళగిరి డ్రస్ మెటీరియల్స్, కరీంనగర్ టవల్స్, లుంగీలు, రాజస్థాన్ బెడ్ దివాగన్‌గా, సెట్స్ సోఫా కవర్స్, ఖాది షర్ట్స్ ఆర్టిఫిషియల్ జ్యువలరీ, హైదరాబాద్ ముత్యాలు, లేడీస్ టాప్స్ లెగ్గింగ్స్, జ్యూట్ బాక్స్ కాటన్ షర్ట్ నైట్ పాయింట్స్, నైటీలు అన్నిరకాల పుస్తకాలు, చిల్డ్రన్స్ టాయ్స్ సారంగపూర్ ఫుడ్ ఐటమ్స్, వన్ గ్రామ్ గోల్డ్ జైపూర్, టాప్స్ మిడ్డీస్, కిచెన్ వేరే, ఇమిటేషన్ జ్యూవలరీ ఐటమ్స్ ఉంటాయని మేనేజర్ గౌతమ్‌కుమార్ తెలిపారు. ఉత్పత్తి ధరలకే అమ్మకాలు ఉంటాయని అన్నారు. సెలవు రోజుల్లో కూడా అమ్మకాలు ఉంటాయని, ప్రవేశం ఉచితంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరాకుల వికాస్‌కుమార్,



సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు లాప్‌టాప్ వితరణ

**వైరా,అక్టోబర్07,ప్రభాతవార్త:**

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో లయన్ పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆర్థిక సహాయంతో లయన్స్ విద్యాట్రస్ట్ ద్వారా లాప్‌టాప్‌ని పల్లిపాడుకు చెందిన బిటెక్ చదువుతున్న విద్యార్థి ఈదుల శివశంకర్‌కి అందించారు. ఈ సందర్భంగా పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ బిటెక్, ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులకి ల్యాప్‌టాప్ అవసరం ఉంటుందని, కాబట్టి ఎంతోమందికి ల్యాప్‌టాప్‌లు నిమిత్తం ఆర్థిక సహాయం లయన్స్ విద్యాట్రస్ట్ ద్వారా అందించామని తవలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శానయమ్‌బాబు, సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ గంగవరపు కిషన్,



వుంద్రు వరలక్ష్మి, సూతకాని శ్రీకాంత్, వుయ్యూరు రామకృష్ణ, యనమద్ది శ్రీను, చెరుకూరి శ్రీను, ఏదునూరి శ్రీను, మోటపోతుల సురేష్ పాల్గొన్నారు.

## నేడు వైరాలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**వైరా,అక్టోబర్07,ప్రభాతవార్త:**

వైరా మండల పరిధిలోని శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో కరెంటు తీగల మధ్య ఉన్న చెట్లను తొలగించే ప్రక్రియలో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వైరా మండల ఏఈ ఎస్ఎస్.కుమార్ విలేకరులకు తెలిపారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం హుండీ లెక్కింపు

**కామేపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం హుండీని శుక్రవారం లెక్కించారు. పరిశీలకురాలు ఆర్.సమత, ఆలయ నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య, ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో సర్పంచ్ బొడ్డు కాంతమ్మ, ఉప సర్పంచ్ రాయల చిన్న వెంకటేశ్వర్లు, భక్తులు, గ్రామస్తుల సమక్షంలో హుండీని లెక్కించారు. 41 రోజులకు రూ. 37,853 భక్తుల ద్వారా ఆలయానికి ఆదాయం వచ్చిందని నిర్వహణాధికారి శేషయ్య, చైర్మన్ శ్రీనివాసరావులు తెలిపారు. ఈ లెక్కింపులో బి.వరప్రసాద్, బాచి, మంచి పుల్లయ్య శర్మ, సత్యమయ్య, సాయి పాల్గొన్నారు.




## సిఎంఆర్‌ఎఫ్ చెక్ అందజేత

**కారేపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



సింగరేణి మండలం మాదారంకు చెందిన నాగండ్ల వెంకటేశ్వరరావుకు మంజూరైన రూ. 60వేల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ శుక్రవారం అందజేసారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారంతో బాధితుడు వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంకు గురికావడంతో సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. వైద్య ఖర్చులు అధికం కావడంతో బాధితుడి అభ్యర్దన మేరకు మరో రూ. 60వేలను అందజేసినట్లు సర్పంచ్ తెలిపారు. బాధితుడు వెంకటేశ్వరరావు మాజీ ఎంపికి ధన్యవాదాలు తెలిపారు.

## కోటమైసమ్మ జాతరలో బందోబస్తు

**కారేపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో గల కోటమైసమ్మ దేవస్తానం



వద్ద జరుగుతున్న జాతరలో సింగరేణి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆరీఫ్ ఆలీఖాన్ ఆధ్వర్యంలో గత 3 రోజుల నుండి భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. జాతర సమయంలో వచ్చే ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రద్దీని నియంత్రించే క్రమంలో కారేపల్లి ఎస్ఐ కుశకుమార్, కామేపల్లి ఎస్ఐ కిరణ్‌కుమార్, నేలకొండపల్లి ఎస్ఐ స్రవంతి రెడ్డితోపాటు సుమారు 120 మందికి పైగా పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. ప్రధానంగా జాతరకు వచ్చే జనం రద్దీగా ఉండటంతో ప్రజలకు తగు జాగ్రత్తలు తెలియజేస్తూ అనుమానితులను ప్రశ్నిస్తున్నారు అదేవిధంగా ఆలయం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో తోపులాటలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. గురువారం భారీగా వర్షం కురవడంతో జాతరకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడ్డా ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్ ్తలు తీసుకున్నారు.

## పోడు భూముల సర్వే చేపట్టిన అధికారులు

**కారేపల్లి, అక్టోబర్ 9, ప్రబాతవార్త**

అటవీ హక్కుల గుర్తింపు చట్టం ద్వారా పోడు భూముల పరిష్కారంపై



ఏజెన్సీ ప్రాంతాలలో అధికారులు పోడుభూముల సాగుపై శుక్రవారం సర్వే చేపట్టారు. రెవిన్యూ, పంచాయతీరాజ్, అటవీ శాఖల సమన్వయంతో పాటు గ్రామస్తాయిలో సమావేశాలు ఏర్పాటుచేసి 2005కు ముందు పోడు భూములు సాగుచేస్తున్న గిరిజనులను మూడుతరాలు అనగా 75 ఏళ్ల నుండి పోడు సాగు చేస్తున్న గిరిజనేతరులకు సంబందించి క్లెయిమ్‌లను గ్రామస్థాయి కమిటిలో చర్చించనున్నారు. క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి వాటి సరిహద్దులను నిర్ణయించటంతోపాటు పోడు సాగు ఎప్పటి నుండి జరుగుతుందనే వివరాలను నిర్దారించనున్నారు. శాటిలైట్ మాప్‌ల ప్రకారం సాంకేతికతో డిజిటల్ సర్వేచేసి భూముల సరిహద్దు నిర్ణయించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయనున్నారు. శుక్రవారం చీమలపాడు, బాజు మల్లాయి గూడెం పరిసర ప్రాంతాలలో పోడు భూములను పంచాయతీ కార్యదర్శితోపాటు అటవీ అధికారులు, చీమలపాడు సర్పంచ్ మాలోతు కిషోర్‌లు భూములను పరిశీలించారు. మండల పరిషత్ అదికారులు, పారెస్ట్ రేంజ్ అదికారులతో సమన్వయం చేసుకుని నిర్దేశించిన ప్రొఫార్మాం ప్రకారం డిజిటల్ సర్వే నిర్వహించి గ్రామాల నుండి తీర్మానాలు పంపటంతోపాటు గిరిజన గిరిజనేతరులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందించేందుకు సర్వే నిర్వహిస్తున్నారు.

### 10 న ఖమ్మం రూరల్ పోలీస్‌స్టేషన్

# ముట్టడికి సీపీఐ శ్రేణులు కదలిరండి

**సీపీఐ నాయకులు సింగు, దండు**

*కల్లూరు,అక్టోబర్ 07, ప్రభాతవార్త*

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హనుమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్‌లతో పాటు ఇతర సీపీఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన ఖమ్మం రూరల్ పోలీస్‌స్టేషన్‌ను సీపీఐ ఆధ్వర్యంలో ముట్టడించనున్నట్లు, ఈ ముట్టడి కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గంలోని సీపీఐ పార్టీ సభ్యులు, సానుభూతిపరులు కదిలిరావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



సింగు నరసింహారావు, దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ సీఐ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ సీపీఐ ఖమ్మం రూరల్ మండలం నాయకత్వాన్ని దుర్భాషలాడుతూ అక్రమ కేసులు పెడతానని తెల్లదారిపల్లి సంఘటనలే, ఏదులాపురంలో కూడా జరుగుతాయంటూ సీపీఐ నాయకత్వాన్ని బెదిరింపులకు పాల్పడుతూ అక్కడున్న టీఆర్ఎస్ నాయకుడికి వత్తాసు పలుకుతూ, హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న సీఐను వెంటనే అక్కడ నుండి ట్రాన్స్ ఫర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్న రూరల్ సీఐపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు, ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, ఏఐటియూసి మండల నాయకులు కొత్తపల్లి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పనితీరును అభినందిస్తున్న ప్రజలు

*సత్తుపల్లి,అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

మండలంలో మరియు పట్టణంలో జరుగుతున్న పలు దొంగతనాలు, ఇతరత్ర సంఘటనలను ఛేదించడంలో సత్తుపల్లి పోలీసులు చాకచక్యంగా వ్యవహరిస్తూ ప్రజలచే శబాష్ పోలీస్ అనిపించుకుంటున్నారు. ఇటీవల మారుమూల గిరిజన గ్రామానికి చెందిన ఓ విద్యర్థిణి చదువు కోసం విజయవాడ వెళ్లేందుకు తన తండ్రి తో బస్టాండ్‌లో బస్సు కోసం ఎదురు చూస్తుండగా, బస్సు ఎక్కే సమయంలో తండ్రి వద్ద ఉన్న రూ.35 వేల నగదును సిని పక్కీలో దొంగలించిన ముగ్గురు దొంగలను పోలీసులు గంట వ్యవధిలోనే పట్టుకొని బాధిత విద్యార్థినికి నగదును అందించడంలో చురుకైన పాత్ర పోషించారు. మరలా సత్తుపల్లి సబ్ జైలర్ కె. హన్మంతరావు క్వార్టర్‌లో లేని సమయంలో సబ్ జైలు నుంచి విడుదలైన ఓ దొంగ ఇంటికి వేసిన తాళాన్ని పగులగొట్టి లోపలికి వెళ్లి పరుపు, బీరువా, ఏసీలు అన్నీ తగులబెట్టి నష్టం సమకూర్చారు. ఈ దొంగ సత్తుపల్లి పట్ట ణా నికి చెందిన కందుకూరి సోమాచారి. మూడేళ్లపాడు ఓ కేసులో జైలు శిక్ష అనుభవించి జూలై నెలలలో



రిలీజ్ అయ్యాడు. నెల రోజుల వ్యవధిలోనే సబ్ జైలర్ ఇళ్లు తగుల బెట్టిన దొంగను సీఐ టి. కరుణాకర్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ శ్రీనివాసరావు, ఎస్. లక్ష్మణరావులు దొంగను చాకచక్యంగా పట్టుకొని శబాష్ పోలీస్ అనిపించుకున్నారు. ఈ దొంగపై పలు ఆసక్తికరమైన విషయాలను సీఐ కరుణాకర్ పత్రికలకు వివరించడం జరిగింది. జైలు జీవితం అనుభవించే సమయంలో సోమాచారిని సత్ ప్రవర్తనతో ఉండాలని సబ్ జైలర్ హన్మంతరావు మందలించడంతో సబ్ జైలర్ హన్మంత రావుపై నింధితుడు సోమాచారి కక్ష పెంచుకొని జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత సబ్ జైలర్ లేని సమయంలో ఇంట్లోని సామాగ్రినంతా తగులబెట్టి పరారయ్యాడు. ఇదే కాకుండా ఒక 20 రోజుల వ్యవధిలోనే ఓ ఇంట్లో చోరికి పాల్పడి రూ. 10 లక్షల నగదును అపహరించి కొంత డబ్బు ఇంట్లో ఇచ్చి మిగతావి జాల్సా జీవితం గడిపాడు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం పోలీసులకు సోమాచారి బస్టాండ్‌లో కనిపించడంతో పట్టుకొని విచారించడంతో జైలు నుంచి విడుదలైన తరువాత చేసిన నేరాలన్నీ అంగీకరించి తన దగ్గర ఉన్న రూ. 1 లక్షా 93 వేల నగదు, రూ. 1 లక్షా 61 వేల విలువైన మొబైల్ ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం జైలు సూపరింటెండెంట్ ఇంటి నుంచి అపహరించిన ధృవపత్రాలను చించి వేయగా, వాటిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వరుస దొంగతనాలకు అలవాటు పడిన సోమాచారిపై కేసు నమోదు చేసి తిరిగి సబ్ జైలుకు పంపించడం జరిగిందని సీఐ తెలిపారు. సోమాచారి తండ్రి, తమ్ముళ్లు పరారీలో ఉన్నారు. సకాలంలో స్పందించి దొంగలను పట్టుకున్నటువంటి కానిస్టేబుల్స్, శ్రీనివాస్‌రావు, లక్ష్మణరావులకు ఉన్నతాధికారుల నుంచి రివార్డులు అందిస్తామని సీఐ కరుణాకర్ తెలిపారు.

# రైతుకు అండగా ‘ మహేంద్ర ’ కంపెనీ

**జనరల్ మేనేజర్ హుస్సేన్ చౌదరి**

*సత్తుపల్లి,అక్టోబర్ 07, ప్రభాతవార్త:*

దసరా పండుగ సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని మహేంద్ర ట్రాక్టర్ షోరూంలో ఘనంగా దసరా సంబరాలు జనరల్ మేనేజర్ హుస్సేన్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. దసరా పండుగ సందర్భంగా ఒక్క రోజులోనే రైతులక 30 ట్రాక్టర్‌లను విక్రయాలు జరి





పారు. మహేంద్ర జనరల్ మేనేజర్ హుస్సేన్ చౌదరి మాట్లాడుతూ రైతులకు మహేంద్ర షోరూం ఎల్లప్పుడు అండగా ఉంటుందని, అతి తక్కువ డౌన్ పేమెంట్‌తో రైతులకు ఆధునిక టెక్నాలజీతో ట్రాక్టర్‌లతో ట్రాక్టర్లను అందజేస్తుం దని, డ్రైవర్లను ఓనర్లను చేసిన ఘనత మహేంద్ర షోరూమ్‌కే ఉంటుందని ఆయన అన్నరు. ఒక్క రోజులోనే సత్తుపల్లి బ్రాంచ్ నందు రైతులకు 30 ట్రాక్టర్లను డెలవరీ చేయడం జరింగిందని, 15 మందిలో ఒకిరిని లక్కీ డ్రా ద్వారా లాటరీ తీసి ఒకరికి సుమారు రూ.2 లక్షల విలువైన ట్రాలీ అందించడం జరుగు తుందని తెలిపారు. మిగిలిన 14 మంది రైతులకు కన్సలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుం దన్నారు. దసరా అనంతరం కూడా ఇదే విధంగా బహుమతులు ఈ నెల చివరి వరకు అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జనరల్ మేనేజర్ హుస్సేన్ చౌదరి కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వినుకొండ వెంకట్, బ్రాంచ్ టీమ్ లీడర్ రాంబాబు, స్వామి, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్స్, బ్రాంచ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.





## పోడు భూముల పరిశీలన



*పెనుబల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త*

పోడు భూముల సాగుదారులు ఎన్నాళ్ళగానో ఎదురుచూస్తున్న ఆశలు చిగురిస్తున్నాయి. గత ఏడాది నవంబర్‌లో పోడుసాగుదారుల నుండి ప్రభుత్వం దరఖాస్తులను కోరింది. సాగుదారులు దరఖాస్తులు చేశారు. శుక్రవారం అటవీ, రెవిన్యూ, పంచాయితీ కార్యదర్శి, అటవీ హక్కుల కమిటి అధికారులు సాగుభూములను పరిశీలించారు. మండలంలో 12 హెబిటేషన్‌గా గుర్తించారు. అట్టి గ్రామాలలో పరిశీలించి నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతారు. పది రోజుల పాటు పరిశీలన జరుగుతుందని సాగుదారులు, అటవీహక్కుల కమిటి అందుబాటులో ఉండాలని అధికారులు తెలిపారు. ఈ పరిశీలనో ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎంపిటిసి కనగాల సురేష్, ఎఫ్‌బిఓ, స్థానిక సర్పంచ్ పాల్గొన్నారు.

## నేడు తల్లాడ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

*తల్లాడ, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

తల్లాడ టౌన్ పీఢర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ రాజేష్ తెలిపారు. తల్లడ, నారాయణపురం, మల్లారం, గ్రామాలకు విద్యుత్ సరఫరాలలో అంతరాయం కలుగుతుందని చెప్పారు.

## మిరప, పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కెవికె శాస్త్రవేత్తలు



*తల్లాడ, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలోని రెడ్డిగూడెం, కొత్త వెంకటగిరి గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ జె హేమంత్‌కుమార్, డాక్టర్ రవికుమార్, వరిపరిశోధన రాజేందర్‌నగర్ (హైద్రాబాద్) శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్‌బాబు, వ్యవసాయ అదికారి ఎండి తాజుద్దీన్, ఉద్యానశాఖ అధికారి మీనాక్షి మిరప, పత్తి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేసారు. మిరపలో కాండం కుళ్లు తెగులు ఆశించినందున ధయోఫోనైట్ మిథైల్ 1.5 గ్రామలు ఒక లీటర్ నీటికి కలిపి మొక్క,కాండం తడిచేలాగా పిచికారి చేయాలన్నారు. పతి ్త పంటలో కాయకుళ్లు తెగులు గమనించినందున కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు, ప్లాంటమైసిన్ లేదా పోషమేషిన్ 11 గ్రాములు 10 లీటర్లు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు నాగుల్‌మీరా, గురుమూర్తి, రైతులు దిరిశాల వెంకటనరసయ్య, సత్యనారాయణ, పాకలపాటి వీరభద్రరావు, నరసింహారావు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కందాళ ఆర్థిక సాయం అందజేత

*నేలకొండపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):* ఇటీవల నేలకొండపల్లి మండలంలోని నాచేపల్లి, గువ్వలగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కొర్లగూడెం, అమ్మగూడెం, బోదులబండ, ముజ్జుగూడెం, సదాశివపురం, అనాసాగరం, కట్టుకాచారం, రాయగూడెం, శంకరగిరితండా గ్రామాలలో వివిధ కారణాల వలన 60 మంది మృతి చెందారు. శుక్రవారం ఆయా మృతుల కుటుంబాలకు గాను ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి కందాళ విజయమ్మ ఆర్థిక సహాయంను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌ఛైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, స్థానిక ఎంపిపి వజ్జా రమ్య, నేలకొండపల్లి వ్యవసాయ



మార్కెట్ కమిటి ఛైర్మన్ నంబూరి శాంత, సిడిసి ఛైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ ఛైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతుబంధు సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల కోఆప్షన్ మెంబర్ ఎండి వాజీద్, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, వివిధ దేవాలయాల ఛైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, మరికంటి రేణుబాబు, కొండా కనకప్రసాదు, సామాల కోటేశ్వరరావు, కుండా శ్రీనివాసరావు, అనగాని నర్సింహరావు, గార్లపాటి నర్సింహరావు, కైలాసపు వెంకటేశ్వర్లు, మోరం మల్లయ్య, ఆదాం, పగిడికత్తుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సహాయకులకు నిత్యావసరాలు అందజేత

*ముదిగొండ అక్టోబర్ 7 (ప్రభాతవార్త):* తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉండాలనే లక్ష్యంతో వారి కుటుంబ పోషణను దృష్టిలో పెట్టుకొని శుక్రవారం వీఆర్ఏలకు బియ్యం, నిత్యవసర సరుకులను ముదిగొండ తహశీల్దార్ జి. శిరీష, నయాబ్ తహశీల్దార్ దామోదర్ సమక్షంలో వారికి అందజేశారు. 75 రోజులుగా సమ్మెలో పాల్గొన్న వీరికి ఏలాంటి జీతభత్యాలు లేకపోవడంతో వితరణ కింద వీటిని అందజేసినందుకు విఆర్ఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అమరం రాము, మహిళా జిల్లా అధ్యక్షురాలు ఉప్పు రమాదేవి, జనరల్



సెక్రటరీ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# తాళ్లగూడెంలో ముమ్మరంగా ఫ్రైడే-డ్రైడే

### పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై ఇంటింటా అవగాహన

*కామేపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):* కామేపల్లి మండలం తాళ్ళగూడెం పంచాయితీలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించారు. లకావత్ సునీత, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఉప సర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి భూక్యా వెంకటేష్, డాక్టర్ లోహిత సారధ్యంలో పంచాయితీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తుల భాగస్వామ్యంతో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. నీటి తొట్లలో, నిరుపయోగ కూలర్‌లలో, పాత టైర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. మంచినీటి వనరులను శుద్ధి చేశారు. రహదారులకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లారు. పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యంపై ఇంటింటా అవగాహన కల్పించారు. సీజనల్





వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించి వ్యాధులకు దూరంగా ఉండి అభివృద్ధి పథంలో పయనించాలని కోరారు. ప్రభుత్వం వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంచాయితీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. తాళ్ళగూడెం పంచాయితీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే కాకుండా ప్రధానంగా స్వచ్ఛ,హరిత,ఆదర్శ, అభివృద్ధిలో అగ్రగామిగా నిలవడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎం.రాజు, ఏఎన్ఎం తాటి తులసి, పంచాయితీ పాలకవర్గ సభ్యులు నల్లమోతు వెంకట నర్సయ్య, అంగన్వాడీ టీచర్లు ఎస్.సుజాత, ప్రమీల, ఆశ కార్యకర్త అజిత తదితరులు పాల్గొన్నారు.

# భర్త చేతిలో భార్య హతం

**అమీనాబాద్‌లో వెలుగు చూసిన ఘటన**

**పోలీసుల అదుపులో నిందితులు..?**

*చెన్నారావుపేట, అక్టోబర్ 7, (ప్రభాతవార్త):* వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో కట్టుకున్న భార్య భర్త చేతిలో హతమైన సంఘటన మండలంలోని అమీనాబాద్ గ్రామంలో శుక్రవారం ఉదయం వెలుగుచూసింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జన్ను అరుణ(38) గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తుంది. ఈమె భర్త నరేష్ ఇదే గ్రామంలో గ్రామీణ వైద్యుడిగా కొనసాగుతున్నారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా గత కొంత కాలంగా ఇరువురి మధ్య మనస్పర్ధలు ఏర్పడ్డాయని స్థానికులు పేర్కొన్నారు. భార్య మరొకరితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుందని భర్త అనుమానించే వాడన్నారు. ఇదే విషయంపై పలుమార్లు గొడవలు సైతం జరిగాయన్నారు. కాగా సద్దుల బతుకమ్మ పండుగ కోసం అరుణ సమీపంలోని తల్లిగారి ఊరైన ముగ్గుంపురం గ్రామానికి వెళ్లిందన్నారు. తిరిగి గురువారం సాయంత్రం ఇంటికి చేరుకుందన్నారు. ప్రవర్తన మార్చుకోవాలని హెచ్చరించినా భార్య తన మాట వినడం లేదని అనుమానంతో క్షణికావేశానికి లోనైన భర్త అదే రాత్రి ఇంట్లో పడుకున్న భార్యపై బలంగా కొట్టాడన్నారు. తల పగిలి రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతిచెందిందన్నారు.

భర్తే హంతకుడు.... విషయం తెలుసుకున్న ముగ్గుంపురం గ్రామానికి చెందిన మృతురాలి తల్లిదండ్రులు, బందువులు గ్రామానికి చేరుకున్నారు. అన్యం పున్యం తెలియని తన





కూతురిని పెట్టుకున్నాడన్నారు. ఆశాకార్యకర్తగా పనిచేస్తూ గ్రామంలో వైద్య సేవలందిస్తుందని ఓర్వలేకనే భర్త ఈ పాపానికి ఒడిగట్టాడని వారు శాపనార్థాలు పెట్టారు. ఇందుకు బాధ్యుడిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.

సమాచారం అందుకున్న వెంటనే నెక్కొండ సిఐ తిరుమల్‌తో పాటు ఎస్ఐలు మహేందర్, నెక్కొండ ఎస్ఐ పర్వీనలు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకున్నారు. హత్య జరిగిన ఘటనకు సంబంధించి వివరాలు సేకరించారు. అనంతరం మృతురాలి తండ్రి కోదూరి కట్టయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం తరలించామని ఎస్ఐ పేర్కొన్నారు.




## భద్రయ్య ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ప్రముఖులు



*తిరుమలాయపాలెం,అక్టోబర్ 7, (ప్రభాతవార్త):* మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు సాయుధ తెలంగాణ పోరాట యోధులు సీపీఎం సీనియర్ నాయకులు పప్పుల భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం నగరంలోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భద్రయ్యను శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షులు తాత మధుసూదన్, టీడీపీ ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్, డా॥ గోపినాథ్, ఎంపీపీ బోడ మంగీలాల్, జడ్పీటీసీ బెల్లం శ్రీను, సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, ప్రజా పంట మండల కార్యదర్శి కమ్మకోమ్మటి నాగేశ్వరరావు, కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భద్రయ్య చూసి ఆయన కుమారులు పప్పుల శ్రీను, ఉపేందర్‌ను ఆరోగ్య పరిస్థితిపై వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యం అందిస్తున్న డాక్టర్లను భద్రయ్యకు మెరుగైన వైద్యం అందించాలని వారు తెలిపారు. ఆరోగ్యంతో తిరిగి ఇంటికి చేరుకోవాలని వారు కోరారు. ఆయనను పరామర్శించిన వారిలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రత్యే సలహాదారు తంబురు దయాకర్‌రెడ్డి, మండల రైతు బంధు సమితి కన్వీనర్ చావా శివరామకృష్ణ, తిరుమలాయపాలెం పిఏసీఎస్ వైస్ ఛైర్మన్ చామకూరి రాజు, పిఏసీఎస్ డైరెక్టర్ చల్ల వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా అధ్యక్షులు దూదిమెట్ల శ్రీను, సీపీఎం నాయకులు దొండేటి నిర్మల్‌రావు, రామనబోయిన రవి, పట్టల పాపారావు, కొక్కిరేణి ఉప సర్పంచ్ సిరి, గద్దె ఉపేందర్ పరామర్శించారు.

## మళ్ళీ మీరే రావాలి సార్

*-టిఆర్ఎస్ కాకపోతే కాంగ్రెస్ నుంచి పోటీ చేయండి*

*-మేము గెలిపిస్తాం*

*-తుమ్మలను అభ్యర్ధించిన బుద్దారం హమాలీలు*



*నేలకొండపల్లి, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):* మళ్ళీ మీరే రావాలి సార్, టిఆర్ఎస్ కాకపోతే, కాంగ్రెస్ నుంచి పోటి చేయండి సార్, మేము గెలిపించుకుంటాము అంటూ మాజీ మంత్రి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తుమ్మల నాగేశ్వరరావును బుద్దారం గ్రామంకు చెందిన ఎఫ్‌సిఐ గోడౌన్ హమాలీలు అభ్యర్ధించారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలోని శాంతినగర్ వద్ద గల ఒక కళ్యాణ మండపంలో జరిగిన ఫంక్షన్‌కు వచ్చిన తుమ్మల నాగేశ్వరరావును కలిసి వారు పై విధంగా వ్యాఖ్యానించారు. బుద్దారం గ్రామంకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు లేవు, దళితబంధు రాలేదని వారు చెప్పారు. అలాగే, మీ హయంలోనే రోడ్లు అన్నీ బాగుపడ్డాయని వారు చెప్పారు. హమాలీలు చెప్పినదంతా విన్న తర్వాత తుమ్మల నాగేశ్వరరావు చిరునవ్వు నవ్వుతూ వారికి చేతులు ఎత్తి నమస్కరిస్తూ వెళ్ళారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, మంకెన వెంకటేశ్వరరావు, కడియాల శ్రీనివాసరావు, యడవల్లి సైదులు, కొమ్మూరి నరేష్, నర్రా పూర్ణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# 10న జరిగే స్క్రీనింగ్‌టెస్ట్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

**-ఐటిడిఏ ఏపీవో (జనరల్)**

**డేవిడ్‌రాజ్**

**భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త :**
భద్రాద్రికొత్తగూడెం మరియు ఖమ్మంజిల్లాలో గల గిరిజన సంక్షేమ గురుకుల నవీకరణ చెందిన జూనియర్ కళాశాలలో, పార్ట్‌టైం జేఎల్ఎస్ ఉద్యోగాల భర్తీగాను, ఈ నెల 10వ తారీఖున స్క్రీనింగ్ టెస్ట్ చాలా పకడ్బందీగా నిర్వహించాలని, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) మరియుఇంచార్జ్ ఆర్‌సీవో (గురుకులం) డేవిడ్‌రాజ్ సంబంధింత ప్రిన్సిపాల్‌లకు ఆదేశించారు శుక్రవారం తన ఛాంబర్ నుండి పరీక్షలు జరిగే కేంద్రాలకు సంబంధించిన ప్రిన్సిపాల్‌లతో ఆయన జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు ఆదేశాల మేరకు పరీక్షలు జరిగే కేంద్రాలలోని ప్రిన్సిపాల్‌లకు ప్రత్యేక ఆదేశాలతో వారికి సూచనలు ఇస్తూ, స్క్రీనింగ్ టెస్ట్ జరిగే పరీక్షా కేంద్రాలలో సంబంధిత ప్రిన్సిపాల్‌లు కేవలం అభ్యర్థులను మాత్రమే పరీక్షా కేంద్రాలలోకి అనుమతించాలని, ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక అబ్జర్వర్‌ను నియమించడం జరిగిందని, వారే పరీక్షా కేంద్రాలలో ప్రశ్నాపత్రాలు అందిస్తారని ఆయన అన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సిబ్బంది కానీ, ఇతరులు ఎవరిని లోపలికి అనుమతించకూడదని, అలాగే పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులు సెల్‌ఫోన్‌లు కానీ,



చేతి గడియారాలు కానీ, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవీ అనుమతించకూడదని, దానికి సంబంధిత ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. పరీక్షలు ఒంటిగంట నుండి రెండు గంటల వరకు మాత్రమే ఉంటుందని, అభ్యర్థులు సమయపాలన పాటించి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆయన అన్నారు. ఈ పరీక్షలు జరుగు కేంద్రాలు టిటిడబ్ల్యూయు ఆర్‌జేసీ (బాలికలు) భద్రాచలం అలాగే గుండాల లో అప్లై చేసుకున్న అబ్యర్థులు టీటీడబ్ల్యూ ఆర్‌జేసీ (బాలికలు సుదిమాలలో పరీక్షలు రాయాలని, అదేవిదంగా టిటిడబ్ల్యూయుఆర్‌జేసీ (బాలురు) కిన్నెరసాని, దమ్మపేట, ఎస్‌వోఈ ఖమ్మం నందు పరీక్షలు జరుగుతాయని ఆయన తెలుపుతూ, సంబందిత ప్రిన్సిపాల్‌లు ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా చాలా శ్రద్ధ తీసుకుని స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం సెల్‌ఏవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 10న పార్ట్‌టైం లెక్చరర్‌ల భర్తీకి స్కీనింగ్ టెస్ట్

**భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త :**
గిరిజన గురుకుల కళాశాలలో పార్ట్‌టైం లెక్చరర్స్ పోస్టుల భర్తీ కోసం భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 10న భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట ధరఖాస్తు రిసిప్ట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకుని పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం 1 గంట నుండి రెండు గంటల వరకు స్క్రీనింగ్ జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ధరఖాస్తు చేసుకున్న గమనించి సకాలంలో పరీక్షకు హాజరుకావాలని కోరారు.



## ఘనంగా రామయ్య నిత్యకళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## రామయ్యను దర్శించుకున్న శ్రీశ్రీశ్రీఅహోబిలజీయర్‌స్వామి



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం శ్రీశ్రీశ్రీఅహోబిలజీయర్‌స్వామి దర్శించుకున్నారు. ముందుగా ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీ దేవస్థాన మర్యాదలతో మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా జీయర్‌స్వామి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలో గల శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని దర్శించుకున్నారు. వేదపండితులు తీర్థప్రసాద వితరణ గావించారు.



## వైరాలో చేనేత హస్తకళా ప్రదర్శన అమ్మకాలు

**వైరా, అక్టోబర్ 07, ప్రభాతవార్త:**
వైరా ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో చేనేత వస్త్ర కళా ప్రదర్శన, అమ్మకాలు దీపావళి పండుగ పురస్కరించుకొని 7వ తారీఖరు నుండి 13వ తారీఖరు వరకు ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి రాత్రి 9గంటల వరకు అమ్మకాలు ఉంటాయని మేనేజర్ తెలిపారు. హస్తకళలు ప్రదర్శనను సర్కిల్ ఇన్స్‌పెక్టర్ తాటిపాముల సురేష్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు అమ్మకాలను ప్రారంబించారు. హస్తకళ ప్రదర్శన అమ్మకాల్లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బెంగాలి కాటన్ చీరలు, గుజరాత్ సారీస్, కాటన్ శారీస్ మంగళగిరి డ్రస్ మెటీరియల్స్, కరీంనగర్ టవల్స్, లుంగీలు, రాజస్థాన్ బెడ్ దివాగన్‌గా, సెట్స్ సోఫా కవర్స్, ఖాది షర్ట్స్ ఆర్టిఫిషియల్ జ్యువలరీ, హైదరాబాద్ ముత్యాలు, లేడీస్ టాప్స్ లెగ్గింగ్స్, జ్యూట్ బాక్స్ కాటన్ షర్ట్ నైట్ పాయింట్స్, నైటీలు అన్నిరకాల పుస్తకాలు, చిల్డ్రన్స్ టాయ్స్ సారంగపూర్ ఫుడ్ ఐటమ్స్, వన్ గ్రామ్ గోల్డ్ జైపూర్, టాప్స్ మిడ్డీస్, కిచెన్ వేరే, ఇమిటేషన్ జ్యూవలరీ ఐటమ్స్ ఉంటాయని మేనేజర్ గౌతమ్‌కుమార్ తెలిపారు. ఉత్పత్తి ధరలకే అమ్మకాలు ఉంటాయని అన్నారు. సెలవు రోజుల్లో కూడా అమ్మకాలు ఉంటాయని, ప్రవేశం ఉచితంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరాకుల వికాస్‌కుమార్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

# పోలీస్ రిక్రూట్‌మెంట్ శారీరధారుఢ్య శిక్షణకు దరఖాస్తులు

**- మణుగూరు ఏరియా**

**జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**



**మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్7ః**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నందు సింగరేణి ఉద్యోగుల, మాజీ ఉద్యోగుల, స్థానిక భూనిర్వాసితుల, పరి సర గ్రామాల నిరుద్యోగ యువతకు పోలీస్ రిక్రూట్‌మెంట్ శారీరక ధారుడ్య శిక్షణకు అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్‌శాఖ రిక్రూట్‌మెంట్ బోర్డు ప్రకటన మేరకు సింగరేణి సంస్థ యాజమాన్యం శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొని ఉద్యోగ అర్హత అవకాశాలు మెరుగుపర్చుకునేందుకు సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన శిక్షకులచే ఫిజికల్ ఫిట్‌నెస్ కోసం భద్రాద్రి స్టేడియం పీవీకాలనీ నందు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డువారు నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మాత్రమే ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పూర్తివివరాలతో ఈ నెల 15లోపు తమ ధరఖాస్తులను ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్ నందు అందజేయాలి తెలిపారు.

# మంచినీటి సరఫరాపై మేయర్ సమీక్ష

**కార్పొరేషన్ అక్టోబర్7 ప్రభాతవార్త:**
ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మంచి నీటి సరఫరాపై నగర మేయర్ పునుకొల్లు నీరజ సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలో గల 60 డివిజన్లపై సమీక్ష నిర్వహించారు. లైన్‌మెన్‌లు బాధ్యతగా నీటి సప్లై చూసుకోవాలని అన్నారు. నీటి సప్లై రాత్రి సమయంలో వదలకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా మంచినీటి సరఫ రా ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు వదలాలన్నారు. నీరు వృధాగా పోకుండా సయాన్ని కుదింపు చేసుకొని సప్లై ఇవ్వా లన్నా రు. లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మ తులు చేసుకోవాలని, మంచినీటి సప్లై అందరికి అందే విధంగా చూసుకోవలని, పాత కలెక్షనున ఉన్న ప్రాంతంలో కొత్త కలెక్షన్లను ఇచ్చి పాత కలెక్షన్‌ను తొలగించాలని అన్నారు. బజార్ పంపు లను పూర్తిగా డమ్మీ చేయాలని అన్నారు. సమా వేశం లో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఇఇ కృష్ణ లాల్, డిఈఈలు, ఏఈలు, లైన్‌మెన్‌లు పాల్గొన్నారు.

